VASANTH KUMAR
Director
QUALITY SERVICE SINCE 1997
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com
AAERI MEMBER QEAC No. E334

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 299, పేజీలు - 08

శనివారం, ఫిబ్రవరి 10, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

**కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కారా.?**
3లో

**శివబాలకృష్ణ ఎఫెక్ట్.**
8లో

**శివ శివా.. ప్రసాదంలో మాంసం ముక్క**
8లో

**అంబేద్కర్ ఓ అద్భుతం**
8లో

## ప్రతిపక్ష నేత కుర్చీ
# ఖాళీగా ఉండకూడదు

### - కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుపై రేవంత్ సెటైర్లు

- ప్రతిపక్ష నేత ఇప్పటికైనా సభకు రావాలన్న రేవంత్ రెడ్డి
- మేం చేసిన మంచిని బీఆర్ఎస్ నేతలు ప్రశంసించడం లేదు, వారి నాయకుడి మెప్పు కోసం ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్య
- టీజీ మార్పు చేయడంతో పాటు జయజయహే తెలంగాణను అధికారిక గేయంగా చేస్తున్నట్లు వెల్లడి
- జూనియర్ ఆర్టిస్ట్ డ్రామాలు అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం
- కలెక్షన్లు, సెలక్షన్లు, ఎలక్షన్లు బీఆర్ఎస్ తీరు అని విమర్శ
- అమరులవడమో, హక్కులు సాధించడమో, ఢిల్లీలో ధర్నా చేయాలని సూచన
- తెలంగాణ హక్కుల కోసం కొట్లాడుతుంటే మా కాళ్లకు కట్టె పెడుతున్నారని ఆరోపణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ రాకపోవడం సభకు గౌరవం కాదన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అసెంబ్లీ సమావేశాలకు ఆయన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. 80 వేల పుస్తకాలు చదివిన ఆయన అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు. అయితే, ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలకే శాపనార్థాలు బెట్టడం బీఆర్ఎస్ నేతలకు సరికాదన్నారు. తెలంగాణ అనేది ఒక భావోద్వేగమని అన్నారు రేవంత్. అందుకే టీఎస్‌ను టీజీగా మారుస్తున్నామన్నారు. ఉద్యమ సమయంలోనే అనేక మంది టీజీ అనే అక్షరాలను తమ వాహనాలకు ఉపయోగించారన్నారు. మరోవైపు, జయ జయహే తెలంగాణ ను రాష్ట్ర గేయంగా ఆమోదించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.కోట్లాది మంది మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని చెప్పారు. ఇలాంటి ప్రభుత్వ చర్యలను ప్రతిపక్ష పార్టీ అభినందించకపోగా విమర్శిస్తోందని రేవంత్ మండిపడ్డారు. నష్టపోతే ఎవరైనా ఆటో తగలబెట్టుకుంటారా?
6లో

## ముందస్తు ఎన్నికల రూమర్స్‌ను
# ఖండించిన ఈసీఐ

### - అప్పుడే షెడ్యూల్ విడుదల




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు కాస్త ముందుగానే జరుగుతాయనే ఊహాగానాలను భారత ఎన్నికల సంఘం ఖండించింది. దీంతో మార్చి రెండో వారంలోనే లోక్ సభ 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఉండనున్నట్లు తెలుస్తోంది. 2019 లాగానే మార్చి రెండో వారంలో ఎన్నికల షెడ్యూల్ ను వెల్లడించేందుకు కమిషన్ వర్గాల సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. 2019 లో మార్చి 10న ఎన్నికల షెడ్యూల్ ను సీఈసీ ప్రకటించింది. ఈసారి షెడ్యూల్
6లో

# కోడి కత్తి శ్రీను జైలు నుంచి విడుదల

- జగన్‌పై దాడి కేసులో నిందితుడు కోడికత్తి శ్రీనివాస్ విడుదల
- వైజాగ్ సెంట్రల్ జైలు నుంచి విడుదలైన శ్రీనివాస్
- కొడుకును చూసి భావోద్వేగానికి గురైన శ్రీనివాస్ తండ్రి

6లో



# ప్రధానితో జగన్ సుదీర్ఘ భేటీ

- పార్లమెంట్‌లో మోదీతో భేటీ
- రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై చర్చ
- విభజన హామీల, నిధులపైనా ప్రస్తావన



**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం జగన్ ఢిల్లీ టూర్ ముగిసింది. పార్లమెంట్‌లో ప్రధాని మోదీతో పాటు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు. ప్రధానమంత్రితో జరిగిన సమావేశాలు రాష్ట్రానికి చెందిన కీలక అంశాలపై చర్చ జరిగినట్లుగా సీఎంవో వర్గాలు తెలిపాయి.

**పోలవరం నిధులు విడుదల చేయాలని కోరిన సీఎం జగన్**


పోలవరం ప్రాజెక్ట్‌లో కాంపొనెంట్ వారీగా సీలింగ్ ఎత్తివేయడానికి కేంద్ర ఆర్థికశాఖ అంగీకరించిందని, దీంతోపాటు ప్రాజెక్టు తొలివిడతను సత్వరమే పూర్తిచేయడానికి రూ.12,911కోట్ల నిధుల విడుదలకూ అంగీకరించిందని, ఈరెండు అంశాలు కేంద్ర కేబినెట్ ఆమోదం కోసం ఎదురుచూస్తున్నాయని, దీనిపై తక్షణమే దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి కోరారు. పోలవరం మొదటి విడత పూర్తిచేయడానికి దాదాపు రూ.17,144 కోట్లు ఖర్చు అవుతాయని, ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదన కూడా జలశక్తిశాఖ పెండింగ్‌లో ఉందని వెంటనే పరిశీలించి ఆమోదం తెలపాలని కోరినట్లుగా సీఎంవో తెలిపింది.

**తెలంగాణ నుంచి కరెంట్ బకాయిలు ఇప్పించాలని విజ్ఞప్తి**

2014 జూన్ నుంచి మూడేళ్లపాటు తెలంగాణ రాష్ట్రానికి ఏపీ జెన్‌కో విద్యుత్ సరఫరా చేసిందని, దీనికి సంబంధించిన రూ.7,230 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే వీటిని చెల్లించేలా చూడాలని సీఎం కోరారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన ప్రత్యేక హెూదా సహా ఇతర హామీలను కూడా అమలు చేయాలని కోరిన సీఎం. రాష్ట్ర ఆర్థిక పురోగతికి ప్రత్యేక హెూదా అవసరమని, పెట్టుబడులు రావడమే కాకుండా తద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు ఏర్పాడతాయని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించామని, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండేలా రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామని, ఇప్పటికే కొన్ని కాలేజీల్లో
6లో

# ఎల్పీ నేతను ఎన్నుకోలేకపోతున్న బీజేపీ

### - మహేశ్వర్ రెడ్డికి తాత్కాలిక బాధ్యతలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఈసారీ అసెంబ్లీ సమావేశాలకు ఎల్పీనేత ఎవరనేది బీజేపీ తేల్చలేదు. ఎంపిక విషయంలో నేతల మధ్య ఆధిపత్యపోరు కొనసాగుతూనే ఉన్నది. ఎల్పీ నేత ఎంపిక వాయిదా పడుతూనే పోతున్నది. రాజాసింగ్‌నా.? మహేశ్వర్‌రెడ్డినా.? వెంకటరమణారెడ్డినా.? అనేది ఎటూ తేల్చుకోలేక అధిష్టానం సతమతమవుతున్నది. రాష్ట్ర నాయకత్వం చేతులెత్తేసి బంతిని జాతీయ నాయకత్వం కోర్టులోకి నెడితే అక్కడా పెండింగ్‌లోనే ఉంది. అంతిమంగా ఎల్పీనేత ఎంపిక కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా తయారైంది.

**తాత్కాలికంగా మహేశ్వర్ రెడ్డికి అప్పగింత**

అసెంబ్లీ సమావేశాల్లో కమలం పార్టీ తరుపున ఎవరు ప్రాతినిధ్యం వహించాలనే దానిపై స్పష్టత లేదు. కానీ నాయకుడ్ని ఎన్నుకునే వరకూ మహేశ్వర్ రెడ్డిని గుర్తించాలని స్పీకర్ కు లేఖ రాశారు. గత అసెంబ్లీలోనూ బీజేఎల్పీ నేత లేరు. 2022 ఆగస్టులో రాజాసింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత ఆ పార్టీకి అసెంబ్లీలో ఎల్పీ నేత లేకుండా పోయారు. ఆ సమయంలో అన్ని అంశాలపైన పట్టున్న రఘునందన్‌రావు, ఈటల రాజేందర్ ఉన్నప్పటికీ దాటవేత ధోరణిని అవలంబించింది. గత అసెంబ్లీలో ఏడాదిన్నర పాటు ఆ పార్టీకి శాసనసభా పక్ష నేత లేరు ప్రస్తుతం కూడా అదే వైఖరితో ముందుకెళు తున్నది. అసెంబ్లీ సమావేశాల ముందు ఏ పార్టీ అయినా ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేస్తుంది. అసెంబ్లీలో ప్రధానంగా లేవనెత్తాల్సిన అంశాలపై ఫోకస్‌పెట్టి
6లో

# పొత్తుల్లో కొత్త చిక్కులు

### - చంద్రబాబుకు కొత్త టెన్షన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో పొత్తుల లెక్కల్లో ఊహించని ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. జగన్ ఓటమి లక్ష్యం ఇప్పటికే టీడీపీ,జనసేన పొత్తు ఖాయమైంది. బీజేపీతో తాజాగా చంద్రబాబు చర్చలతో తిరిగి 2014 పొత్తులు ఖాయం అనే చర్చ మొదలైంది. పొత్తులు ఖాయమైనా సీట్ల వ్యవహారం ఇప్పుడు మూడు పార్టీల్లో చిక్కుముడిగా మారింది. జనసేన, బీజేపీ పొత్తులో భాగంగా 50-60 అసెంబ్లీ, 10 ఎంపీ సీట్లు కోరుతున్నారు. చంద్రబాబు 35-40 అసెంబ్లీ, 6 ఎంపీ స్థానాలు ఇస్తానని ప్రతిపాదించినా బీజేపీ అంగీకరించటం లేదని సమాచారం.

**కీలక పరిణామాలు**

టీడీపీకి ఈ ఎన్నికలు నవ్ ఆర్ నెవర్ అన్నట్లుగా మారాయి. ఎలాగైనా అధికారంలోకి రావాలనేది చంద్రబాబు లక్ష్యం. ఇందుకోసం జనసేనతో పాటుగా బీజేపీతోనూ పొత్తుకు సిద్దమయ్యారు. తాజాగా అమిత్ షా తో చర్చల తరువాత పొత్తు దాదాపు ఖాయమైందని చెబుతున్నారు. ఈ సమయంలోనే సీట్ల పంపకాల చర్చలు తెర మీదకు వచ్చాయి. జనసేనకు 25-27 సీట్లు ఇచ్చేలా చంద్రబాబు- పవన్
6లో

## పదే పదే
# అగ్గిపెట్టే ముచ్చట

### - అసెంబ్లీలో కాంగ్రెస్‌పై హరీష్ రావు ఆగ్రహం



**హైదరాబాద్ :** అసెంబ్లీలో కాంగ్రెస్ నేతల ప్రసంగాలపై హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ ఏదైనా మాట్లాడితే.. అగ్గిపెట్టె ముచ్చట తీసుకువస్తారు. అది సరికాదని హరీశ్‌రావు అన్నారు. శాసనసభలో గవర్నర్
6లో

# రేవంత్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

### - ఓటుకు నోటు కేసులో షాక్




**హైదరాబాద్ / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఓటుకు నోటు కేసులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి షాక్ తగిలింది. ఈ కేసులో ఆయనకు శుక్రవారం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఈ కేసు విచారణను తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్‌కు మార్చాలంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి సుప్రీంలో ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మోహతా
6లో

## పీవీ నరసింహారావుకు
# భారతరత్న

### - చరణ్ సింగ్, స్వామినాథన్ లకు కూడా

- ఈ ఏడాది ఐదుగురికి భారతరత్న పురస్కారాలు
- ఇప్పటికే కర్పూరీ ఠాకూర్, ఎల్ కే అద్వానీలకు భారతరత్న ప్రకటన
- ఎక్స్ వేదికగా ప్రకటించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తెలుగుజాతి ఆణిముత్యం, బహుబాషా కోవిదుడు, ఆర్థిక సంస్కరణల పితామహుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను ప్రకటించింది. పీవీతో పాటు మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, హరితవిప్లవ
6లో

# రగులుతున్న ఉత్తరాఖండ్

### - ఎన్నికలకు ముందు మంటలు



**డెహ్రాడూన్ (ప్రశ్న న్యూస్)** చార్ ధామ్ యాత్రలకు ప్రశిద్ధి చెందిన దేవ భూమి ఉత్తరాఖండ్‌లో గత నాలుగు రోజులుగా అలజడి నెలకొంది. ఇక్కడి బీజేపీ ప్రభుత్వం ముఖ్యంగా ఫైర్‌బ్రాండ్ నాయకుడు ముఖ్యమంత్రి పుష్కర సింగ్ ధామీ వ్యవహరిస్తున్న తీరు, దూకుడుగా తీసుకుంటున్న నిర్ణయాలు అగ్నికి ఆజ్యం పోసినట్టు శాంతి భద్రతలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. ముఖ్యంగా పార్లమెంటు ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోడీని మరింత ప్రసన్నం చేసుకునే లక్ష్యంతో సీఎం వేస్తున్న అడుగులు వివాదాలకు దారితీస్తున్నాయి.
6లో

# గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోడీ మాత్రమే ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు

## మంథని పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి

మంథని (ప్రశ్న న్యూస్ ) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పల్లెకు పోదాం బస్తీకి పోదాం కార్యక్రమం ఈరోజు మంథని పట్టణంలోని ముత్యాలమ్మ వాడలో ప్రారంభించి కేంద్రంలోని నరేంద్ర మోడీ పరిపాలనలో జరిగిన అభివృద్ధి పథకాలు ప్రజా సంక్షేమ పథకాలు ఇంటింటికి తిరుగుతూ దేశంలో మరోసారి మోదీ ప్రభుత్వం రావాలని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు వివరించడం జరిగింది ఈ సందర్భంగా మంథని పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా హిందువులకు కేంద్ర బిందువుగా అయోధ్య రామ మందిరం కేవలం మోడీ తోనే సాధ్యమైందని దేశంలో కరోనా కష్టకాలంలో వ్యాక్సిన్ అందించి కోట్లాది మంది ప్రజల ప్రాణాలు కాపాడారని అదేవిధంగా ప్రపంచ దేశాలకు సైతం మన దేశ వ్యాక్సిన్ సరఫరా అందించిన ఘనత కేవలం మోడీ తోనే సాధ్యమైందని విశ్వకర్మ యువజన పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక స్వావలంబన అందించి ఉపాధి కల్పన ఇవ్వడం జరుగుతుందని చిన్న సన్న కారు నిరుపేద రైతులందరికీ కిసాన్ సమాన్ యోజన కింద సంవత్సరానికి 6000 రూపాయల పెట్టుబడి సాయం అందివ్వడం జరుగుతుందని దేశంలోని నిరుపేదలకు ప్రతినెల ఉచిత రేషన్ బియ్యం 2029 వరకు అందివ్వాలని మోడీ అందివ్వడం జరుగుతుందని వివరించారు వీధి వ్యాపారస్తులకు ముద్ర యోజన పథకం కింద సాయం చేస్తున్నారని బాలికా సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఆడపిల్లల తల్లిదండ్రులకు సాయం అందివ్వడం జరుగుతుందని గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీల నిర్మాణం రైతులందరికీ వ్యవసాయంలో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి గ్రామాలలో రైతు వేదికల నిర్మాణం వైకుంఠధామాల నిర్మాణం గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామీణ స్థాయి పిల్లలకు పౌష్టికాహారం అందించడం స్వయం సహాయక సంఘాలకు తక్కువ వడ్డీకి రుణాలు అందించడం పల్లె దావకానాలు ఏర్పాటు చేయడం ఇంకా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కేంద్ర నిధుల ద్వారా నిర్మించడం జరిగిందని నేషనల్ హైవేల నిర్మాణాల ద్వారా ప్రతి గ్రామంతో కనెక్టివిటీ పెరిగిందని వివరించారు అనంతరం మంథని పట్టణ ఇన్చార్జ్ సబ్బని సంతోష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశం విశ్వ గురువు స్థాయిగా ఎదగడానికి నరేంద్ర మోడీ కృషి ఎంతో ఉందని ఈ శ్రమ కార్డు లేబర్ కార్డు ఆయుష్మాన్ భారత్ లాంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలు మన



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి సుభిక్ష పరిపాలన అందించడం జరిగిందని గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం నరేంద్ర మోడీ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించి మరోసారి కేంద్రంలో మోడీ రావాలని మరిన్ని ప్రజా సంక్షేమ పరిపాలన అందించే విధంగా ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు శ్రీనివాస్ మంథని అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ ఫుల్ టైమర్ నరేందర్ పట్టణ ఉపాధ్యక్షులు దాసరి శ్రవణ్ కోశాధికారి పార్వతి విష్ణు భీమనపల్లి సురేందర్ దాసరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కు పెద్దపెల్లి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలి





మంథని (ప్రశ్న న్యూస్ ) పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాతీయ కాంగ్రెస్ వర్కర్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సందీప్ పెద్దపల్లి పార్లమెంటు న్యాయ యాత్రలో భాగంగా మంచిర్యాల జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని ఓపెన్ కాస్ట్ లో పనిచేస్తున్న కార్మికులను కలిసి వారితో ఆత్మీయంగా ముచ్చటించడం జరిగింది.ఆ తర్వాత రామకృష్ణాపూర్ పట్టణంలోని బీజోన్ రాజీవ్ చౌక్ లో కూరగాయల మార్కెట్ దుకాణ సముదాయములను కలిసి ముచ్చటించటం జరిగింది. ఈ సందర్భంగా కూరగాయల వ్యాపారులు తాము ఓపెన్ ప్లేస్ లో కూరగాయలు అమ్ముకుంటున్నామని దాని వల్ల ఆవులు గేదెలు బాగా లోపలికి వచ్చి ఇబ్బంది పెడుతున్నాయని వారికి ఒక షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని విన్నవించడం జరిగింది. దీనికి బదులుగా టిక్కెట్ వచ్చి ఎంపీగా గెలిస్తే ఖచ్చితంగా తమరి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఆ తర్వాత %=ఖ% 5 గనిలో కార్మికులను కలిసి వారితో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా కట్కూరి సందీప్ మాట్లాడుతూ కష్టపడ్డ వారికే కాంగ్రెస్ టికెట్ ఇస్తుందని దానికి పూర్తి అర్హత తనకే ఉందని, తప్పకుండా టికెట్ తనకే వస్తుందని కార్మికులు, కర్షకులు ప్రజలు, విద్యార్థులు, మరియు యువత పెద్ద మొత్తంలో తనకు మద్దతు ఇస్తున్నారని కచ్చితంగా భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# దుర్గమ్మ దీవెన మాకు కావాలి చైర్మన్ మక్కలసత్యనారాయణ

- పేదవాడి ఆకలి తీరుస్తున్న అమావాస్య తీర్థప్రసాదాలు.
- నగరంలో అమ్మవారి ఆలయాల్లో గొప్ప పేద తేడాలేకుండా సహపంక్తి భోజనాలు.
- తల్లి ఆశీస్సులకు పాత్రులైతున్న నేతలు, బస్తీ పెద్దలు.

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ప్రముఖ దేవాలయాలు వద్దగతంలో అన్నదానం నిర్వహించేవారు.సాక్షాత్తు భగవంతుడు కొలువు తీరినఆలయాలు మాత్రమే దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోకార్యకలాపాలు నిర్వహిస్తు, పర్వదినాన అమరావతి పై ఉత్సాహ విగ్రహాలను ఊరేగిస్తారు.సంవత్సరంలో ఒక్కసారి జాతర నిర్వహిస్తుభక్తులను విశేషంగా ఆకట్టుకునేలా ఏర్పాట్లు చేస్తారు దేవాదాయ శాఖ అధికారులు.అదిగాక భగవంతుని దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు తీసుకుని పుణ్యతులు అవుతారు భక్తజనం.ఇదిగతం.ట్రెండ్ మారింది : తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఊరు పొలిమేరల్లో ఉండే అమ్మవారికిగ్రామ ప్రజలు తల్లికి బోనం సమర్పించి సంప్రదాయ పద్ధతిలో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమవుతాయి.ఇక నగరానికి వస్తే బస్తీల్లో, కాలనీలో అమ్మాలని కన్న అమ్మ పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ట చేసి (ప్రాణప్రతిష్ట) ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.తదనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు సౌకర్యార్థంకోసం అరటి ఆకులో అన్నదానకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారుప్రస్తుతం నగరంలో ఎక్కడ చూసినా అమావాస్య తీర్థప్రసాదాలు తీసుకోవడానికిభక్తులు, ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకడుపు నింపుతున్న ఆలయ కమిటీ నిర్వాహకులు.ఈ నేపథ్యంలో నిన్న బోయిన్ పల్లి పరిసర ప్రాంతాల్లో అమావాస్య అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్బి.ఆర్.అంబెత్కర్ కూరగాయల మార్కెట్ యార్డు ను ఆనుకొని



ఉన్న రిటైర్ కూరగాయల మార్కెట్లో శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో, అమావాస్యను పురష్కరించుకుని బోయినపల్లి రిటైల్ కూరగాయల మార్కెట్లోని కనకదుర్గమ్మ అలయంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మెన్ మక్కాల సత్యనారయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా కనకదుర్గమ్మ గుడిలో మక్కాల సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం మొదలు పెట్టారు. ఈ సందర్భంగా మక్కాల సత్యనారయణ మాట్లాడుతూ దేశం, రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలు సుఖశాంతులతో వెలుగొందాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హెూమం నిర్వహించామని అన్నారు. ప్రతి అమావాస్యకు అన్నదాన కార్యక్రమంనిర్వహిస్తుండటంతో భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తుండటం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి కృప కాటాక్షంతో ప్రజలు నిత్యం ఆయువు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుని ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కనకదుర్గ ఆలయంలో ప్రతి అమావాస్యకు అన్నదానం చేసేందుకు తగిన సహాయ సహాకారాలు అందిస్తున్న అలయ కమిటి సభ్యులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో రిటైల్ కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు కోతిమీర్ అశోక్. వైస్ చైర్మెన్ రమేష్, ప్రదాన కార్యదర్శి నిమ్మకాయల నర్సింగ్, కార్యదర్శి మక్కాల నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పీవీకి భారతరత్న అత్యున్నత పురస్కారం దక్కడానికై, పుట్ట మధు హర్షం వ్యక్తం చేసినారు



మంథని( ప్రశ్న న్యూస్) తెలంగాణ బిడ్డ, భారత మాజీ ప్రధాని బహుభాషా కోవిదులు పంచవర్ష ప్రణాళికల సృష్టికర్త పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న' దక్కడం పట్ల జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ హర్షం వ్యక్తం చేశారు. మంథని ఎమ్మెల్యేగా నాలుగు సార్లు గెలిచిన పీవీ నరసింహారావు ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా ముఖ్యమంత్రిగా ఎన్నో పదవులు అనుభవించి ప్రధాన మంత్రిగా దేశానికే వన్నెతెచ్చాడని ఆయనను కొనియాడారు. ఈ పురస్కారం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పీవీకి 'భారతరత్న' ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు.భారాస ప్రభుత్వం ఘనంగా పీవీ శతజయంతి ఉత్సవాలను నిర్వహించిందని. ఆయనకు భారతరత్న ప్రకటించాలని పార్టీ తరఫున కోరడం జరిగిందని. పీవీకి ఈ అత్యున్నత పురస్కారం రావడం యావత్ తెలంగాణకు గర్వకారణంఅని ఆయన పేర్కొన్నారు.

# ఇద్దరు విద్యార్థులు కొట్టుకున్న ఘర్షణలో :ఒకరు మృతి



నిర్మల్(ప్రశ్న న్యూస్) నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలం చించోలి బి గ్రామం వద్ద గల మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఇద్దరు టెన్త్ విద్యార్థుల మధ్య గురువారం రాత్రి ఘర్షణ జరిగింది. ఇద్దరు విద్యార్థులు గొడవ పడడంతో అర్బాజ్ (15) అనే విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యార్థి మృతదేహాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న పోలీసులు పాఠశాలకు వెళ్లి వివరాలు సేకరించారు.ఈ విషయం తెలుసుకున్న మృతుని బంధువులు, స్నేహితులు ఆసుపత్రి వద్ద ఆందోళన చేశారు.బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబంలో ఇద్దరు పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలని, రూ.25 లక్షల పరిహారంతో పాటు నిందితున్ని కఠినంగా శిక్షించే వరకు వెళ్లేది లేదని ఆస్పత్రి వద్ద ఆందోళన చేశారు.దీంతో నిర్మల్ ఆర్డీవో ప్రభుత్వ ఏరియా ఆసు పత్రికి చేరుకొని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఈవిషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చేస్తానని చెప్పడంతో ఆందోళన విరమించారు.

# సీసీటీవీ నిఘా నేత్రంలో మేడారం

- జాతర లో నేరాలను కట్టడి చేసే లక్ష్యంతో 500 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు
- 500 మంది సిసిఎస్ స్పెషల్ బ్రాంచ్ అధికారులతో ప్రత్యేక నిఘా బృందం
- మేడారం జాతరను అందరి అధికారుల సమన్వయంతో జాతర ను ఘనంగా జరిపిద్దాం :మల్టీ జోన్ ఐజి తరుణ్ జోషి






మేడారం (ప్రశ్న న్యూస్) హరిత కాకతీయలో నోడల్ అధికారుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్టీ జోన్ ఐజి తరుణ్ జోషి జాతర ఏర్పాట్ల పై నోడల్ అధికారులతో గత జాతరలో ఎదురైన సవాళ్లు వాటి పరిష్కారాల దిశగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజి గారు మాట్లాడుతూ డ్యూటీ పాయింట్లలో పాటించవలసిన జాగ్రత్తలు వివరిస్తూ భక్తులతో ఓపికగా వ్యవహరించాలని సూచించారు.మేడారం జాతరలో ట్రాఫిక్ నిర్వహణ ఛాలెంజింగ్ గా ఉంటుందని ఈసారి జాతరకు కోటి యాభై లక్షల మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉన్నందున సుమారుగా 5 లక్షల వాహనాలు వచ్చే అవకాశం ఉందని దానికి అనుగుణంగా పార్కింగ్ స్థలాలను పెంచుకోవడం జరిగిందని క్రమ పద్ధతిలో వాహనాలను పార్కింగ్ స్థలాలకు మళ్ళించగలిగితే పార్కింగ్ స్థలాలను పూర్తి సామర్థ్యం నింపుకోగలిగితే ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా విజయవంతంగా నిర్వహించగలుగుతామని తెలియచేసారు.100 కు పైగా ద్విచక్ర వాహనాలతో ట్రాఫిక్ క్లియరెన్స్ లో భాగంగా పెట్టడం జరిగిందని అనుకోని విధంగా ఎక్కడైనా యాక్సిడెంట్ ఏర్పడితే అంబులెన్స్ లేదా పోలీసు వాహనాలలో వారిని వెంటనే ఆస్పత్రికి తరలించాలని లేనియెడల రోడ్డుపై ట్రాఫిక్ రద్దీకి అవకాశం ఉంటుందని.ట్రాఫిక్, పార్కింగ్ స్థలాలు మరియు గద్దెల వద్ద పుషింగ్ పార్టీల పాత్ర కీలకంగా ఉంటుందని వద్ద భక్తులు ఎక్కువ సేపు వేచి ఉండకుండా త్వరగా కదిలేలా పుషింగ్ పార్టీ లను నియమించామని మేడారం మొత్తం 500 సీసీటీవీ కెమెరాల నిఘా నేత్రంలో ఉంటుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్టు తెలియచేసారు. నూతనంగా నిర్మించబడిన కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ సెంటర్ నుండి పర్యవేక్షించడం జరుగుతుంది.శబరిష్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం అమలులో ఉన్నందున పెద్ద మొత్తంలో మహిళ భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున మహిళల వద్ద ఉన్న విలువైన వస్తువులు చోరీ అయ్యే అవకాశం ఉన్నందున 500 మంది ని సిసిఎస్ స్పెషల్ బ్రాంచ్ నుండి కేటాయించడం జరిగిందని ఈవ్ టీజింగ్ వంటి సమస్యలు తలెత్తకుండా షీ టీం.ఎ హెచ్ టి యు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నుండి మహిళా సిబ్బందిని కేటాయించడం జరిగిందని సమయపాలనతో విధులు నిర్వహిస్తే క్రౌడ్ కంట్రోల్ చేయగలుగుతామని సిబ్బందికి వివరించారు.డ్యూటీ పాయింట్ వద్ద ఇతర డిపార్ట్మెంట్ల అధికారులతో సమన్వయంతో పని చేయాలని కోరుతూ సమ్మక్క సారక్క జాతరలో పోలీస్ పాత్ర అనిర్వచనీయమైనదని జాతరను విజయవంతంగా నిర్వహించి పోలీస్ శాఖకు మరింత మంచి పేరును తీసుకురావాలని కోరుతూ జాతరను దేశం గర్వించదగ్గ రీతిలో జరుపుకోవాల్సిన బాధ్యత మన మీదనే భక్తులు పోలీసులకు సహకరించాలని ఎస్ పి కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్ పి ములుగు శబరిష్.ఎస్ పి వికారాబాద్ కోటిరెడ్డి, ఎస్ పి భూపాలపల్లి కిరణ్ ఖారే,ఓ ఎస్ డి ములుగు అశోక్ కుమార్. ఏ ఎస్ పి ఏటూరునాగారం సంకీర్త్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల సంరక్షణ సంఘం రాష్ట్ర కమిటీ నియామకం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మానవ హక్కుల సంరక్షణ సంఘం రాష్ట్ర కమిటీని వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం శివానంద్ శుక్రవారం నాడు ప్రకటించారు. తెలంగాణలో మానవ, వినియోగదారుల హక్కులు, విద్య, వైద్యం, ఆహారం కోసం ఈ కమిటీ పనిచేస్తుందని వ్యవస్థాపకులు ఎం. శివానంద్ తెలిపారు. వ్యవస్థాపక కమిటీ నేతృత్వంలో అన్ని జిల్లాలు, నియోజకవర్గ, మండలాల కమిటీలు త్వరలో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. స్వచ్ఛందంగా పనిచేయాలనుకునేవారు సంబంధింత ప్రాంతం ప్రతినిధులను సంప్రదించాలని కోరారు. ఉపాధ్యక్షులుగా కే. ఆనంద్ సలహా మండలి సభ్యులుగా సీహెచ్ లింగమూర్తి, బి కమలాకర్, ఏ నెహ్రూ, గోపి శంకర్, ఏ పాండురంగ రావును నియమించారు. రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులుగా ఎం సందీప్ కుమార్, వి ప్రణయ్, పి శశాంక్, శ్రీనివాస చారి, డి గిరి, గుల్లి జాషువా, సి ఇజ్రాయిల్, బి రమాకాంత్, జె శివ చైతన్య, అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రతినిధులుగా సిహెచ్ అనురాధ, వై జ్ఞానేంద్రప్రసాద్, సింపి మిశ్రా, కే స్మిత, శివరామకృష్ణ, తాటిపల్లి రజిత, బి మహేష్, మనోజ్ కుమార్, డాక్టర్ ఏ కార్తీక్ గౌడ్, రెడ్డిగాళ్ళ శేఖర్, ఎస్ జీవన్, టీ వేణుమాధవ్, డాక్రే దత్తారిని నియమించారు.

## ప్రజా ప్రభుత్వంలో. ప్రజా ప్రతినిదులు అధికారులు సమన్వయంతోపనిచేయాలి.

**మంథని ఎంపీపీ.కొండ.శంకరు**



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని మండలం విలోచవారం లోని దుద్దిల్ల శ్రీధర్ బాబు .ఐటీ , పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల మంత్రి గారి ,ఆదేశాల మేరకు.ఈ రోజు విలొచవరం గ్రామపంచాయితీ లో .స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ గ్రామసభలో వారు మాట్లాడుతూ ,అధికారులు ప్రజలతో మమేకం అయి , గ్రామాభివృద్దికి తోడ్పడాలి, అని. వారు అన్నారు. 7 వ తేదీ నుండి 15 వ తారీకు వరకు. రోజు వారి కార్యక్రమాలు సక్రమంగా జరిగే విధంగా స్పెషల్ ఆఫీసర్ తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని కొరినారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ ఎంపీడీవో ఉమేష్ ఎంపీ ఓ అరిఫ్ డాక్టర్ స్రుజన్ . ఏపీవో సదానందం . టి ఏ సారమ్మ. ఆశా వర్కర్ ,డీలర్ నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు.అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీవీకి భారతరత్న తెలుగువారికి గర్వకారణం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బహుభాషా కోవిదుడు, ప్రజ్ఞాశీలి భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజం వేసి గాడి తప్పిన భారత ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం యావత్ భారత జాతి గర్వించదగ్గ విజయమని బిజెపి ఓబీసీ మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక తెలుగు తేజానికి దేశంలో అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించిన మోడీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.గతంలో దేశానికి అనేక సేవలు అందించిన మాజీ ప్రధాని చరణ్ సింగ్, వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ఎం.ఎస్ స్వామి నాథన్ లాంటి వారి సేవలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించలేదని అన్నారు. గతంలో కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 31 మార్చ్ 1990 సంవత్సరంలో డాక్టర్ బి. ఆర్ అంబెద్కర్ కి భారతరత్న ప్రకటించి ఇవ్వకుండ అవమానిస్తే మోడీ ప్రభుత్వం భారతరత్న అవార్డు వారి మరణానంతరం అందజేసి అంబెద్కర్ కి సరియైన గౌరవం ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ అవార్డులు రావాలన్న పైరవీలకే ప్రాధాన్యం ఉండేదని ఇప్పుడు పైరవీలకు స్థానం లేకుండా నిజమైన వారిని గుర్తించి వివిధ అవార్డులు అందజేయడం దేశానికే గర్వకారణం అని కొనియాడారు.

## తార్నాక రహదారిపై భారీ పాము

**భయాందోళనకు గురైన వాహనదారులు**

**తార్నాక నుండి మెట్టుగూడ వరకు ట్రాఫిక్ జామ్**



తార్నాక (ప్రశ్న న్యూస్) తార్నాక మెట్రో స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి దాదాపు 11 గంటల సమయంలో ఓ భారీ పాము రోడ్డు పైకి రావడంతో వాహనాదారులు ఒక్కసారిగా



భయభ్రాంతులయ్యారు. పామును చూసిన వాహనదారులు వాహనాలు నిలుపుకొని దూరంగా ఉండడంతో తార్నాక నుండి మెట్టుగూడ వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

## వైయస్సార్ ఆసరా రుణాలను పంపిణి చేసిన మంత్రి పెద్దిరెడ్డి

**పుంగనూరు** పుంగనూరు పట్టణం బిఎంఎస్ క్లబ్ ఆవరణలో జరిగిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత రుణాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో కులమత తారతమ్యాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని ఆయన అన్నారు.

అనంతరం ఆయన ప్రసంగిస్తూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై మండిపడ్డారు. గతంలో చంద్రబాబు నాయుడు రుణమాఫీలు చేస్తామని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చేశారని ఆయన విమర్శించారు. గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో రావడానికి మామను సైతం వెన్నుపోటు పొడిచారని అలాంటి చంద్రబాబు నాయుడుని మళ్లీ ముఖ్యమంత్రి చేస్తే ప్రజలు మళ్లీమళ్లీ మోసపోయే పరిస్థితి వస్తుందని ఆయన విమర్శించారు.

# కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కారా.?

## - టైగర్ వస్తుందన్న కేటీఆర్ ప్రకటనలు ప్రచారానికేనా ?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ వస్తారని కేటీఆర్ ఇటీవల తరచూ ప్రకటిస్తూ వస్తున్నారు. టైగర్ వస్తుందని ఇక కాంగ్రెస్ పని ఖతమేనని కూడా చెప్పారు. అయితే కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరించారు కానీ అసెంబ్లీకి హాజరు కాలేదు. గవర్నర్ ప్రసంగానికి హాజరు కాలేదు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపై చర్చకూ హాజరు కాలేదు. గతంలో కేటీఆర్ చేసిన ప్రకటలను గుర్తు చేస్తున్న కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పై విమర్శలు చేస్తున్నారు. సీఎం రేవంత్ తో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయన కేసీఆర్ తీరుపై విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష నేత హెూదాలో ఉండి బీఏసీ సమావేశానికీ వెళ్లలేదు. తొలి రోజు గవర్నర్ ప్రసంగానికి ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరు కాకపోవడం అసెంబ్లీని అవమానించడమేనన్న విమర్శలను కాంగ్రెస్ నేతలు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం కేసీఆర్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ సమీక్షా సమావేశానికి వెళ్లిన కేసీఆర్ అసెంబ్లీ సమావేశానికి ఎందుకు రాలేదని అధికార పక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ మీటింగ్ కు వెళ్లినప్పుడు సహకరించిన ఆరోగ్యం అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడానికి సహకరించదా.? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. నిజానికి బీఏసీ సమావేశానికి కేసీఆర్, కడియం శ్రీహరి హాజరవుతారని ఆ పార్టీ నేతలు పేర్లు ఇచ్చారు. దీంతో ఆయన హాజరవుతారని అనుకున్నారు. కానీ సమావేశానికి మాత్రం ఆయన స్థానంలో హరీశ్ రావు వెళ్లారు. నిబంధనల ప్రకారం ముందు పేర్లిచ్చిన వారే రావాలని మంత్రి శ్రీధర్ బాబు సమాధానమివ్వగానే ఆయన వెనుదిరిగారు. కావాలనే కేసీఆర్ బదులు హరీశ్ ను పంపారని విమర్శలు వస్తున్నాయి. మరోవైపు ప్రతిపక్ష నేతకు అసెంబ్లీలో కేటాయించిన చాంబర్ పై బీఆర్ఎస్ నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. హెూదాను బట్టి నిబంధనల ప్రకారమే చాంబర్ ను స్పీకర్ కేటాయిస్తారు. అదే ప్రకారం కేసీఆర్ కు కేటాయించారు. దీనిపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం సరైంది కాదని సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. చాంబర్ కేటాయింపును కూడా రాజకీయం చేయడమేంటని ప్రశ్నిస్తున్నారు, ప్రతిపక్ష నాయకుడి హెూదాలో సభకు హాజరై ఆదర్శంగా నిలవాల్సింది పోయి ఇష్టారీతిలో వ్యవహరించడం సరికాదని అధికార పక్ష నేతలు ఆయన తీరును తప్పు పడుతున్నారు. అయితే కేసీఆర్ సరైన



సమయంలో సభకు వస్తారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించే అంశంపై చర్చ పెడితే కేసీఆర్ వచ్చి బీఆర్ఎస్ తరపున ప్రభుత్వ తీరును ఎండగడతారని చెబుతున్నారు.

# కవులకు మెమోంటోలు ముఖ్యమా.?

## కవులంటే ప్రచార కర్తలా.?

## కవులంటే టిష్యూ పేపర్సా.?

కవులకు మెమోంటోలు ముఖ్యమా? కాదా? గత నాలుగు ఐదు రోజులుగా ఇదే ప్రశ్న నా మదిలో గునపంలా గుచ్చుతుంది. ఇందుకు కారణం లేకపోలేదు. వారం రోజుల క్రితం నేను ఓ పుస్తక ఆవిష్కరణ సభకు వెళ్లాను. కవి సమ్మేళనం అంటే చాలు ప్రాణం లేసోస్తుంది. ఎందుకంటే మన కవితను నలుగురు వింటారు. మనకు నలుగురిలో గౌరవం దక్కుతుందని, అంతే కదా నేటి కవులకు అందేది. అంతకు మించి ఏమైనా ఉంటుందా అంటే ఉండదు. అందుకే కాబోలు నాలాంటి వారి ఇళ్లల్లో కవి సమ్మేళనం అంటే టైం వేస్టు పని అనే విధంగా మాట్లాడతారు. నేటి కాలంలో ఏ పని చేసినా నాలుగు పైసలు వస్తాయా? లేదా? అనే ఎవరైనా ఆలోచిస్తారు. కేవలం ఒక కవి మాత్రమే తనకు దక్కే గౌరవం గురించి ఆలోచిస్తాడు. కానీ నాకు ఏదురైన సంఘటను బట్టి కవి అంటే ప్రచార కర్తలా... లేక టిష్యూ పేపర్సా.. కవులకు మెమోంటోలు అవసరం లేదా..? అని అనిపిస్తుంది. నేను ఓ పుస్తకావిష్కరణ సభకు వెళ్లాను. కొన్ని అనివార్య కారణాల వల్ల ఇంటికి వెళ్ళ్వి ఉండడంతో నిర్వాహకులకు ముందుగా అవకాశం అడిగాను. వారు సమయం అడిగారు. నేను వేచి చూశాను. అప్పటికే ఆలస్యం కావడంతో తప్పని సరిగా వెళ్లాల్సి వచ్చింది. నిర్వాహకులు కూడా వెళ్లమని చెప్పారు. దాంతో అక్కడి నుంచి నేను బయల్దేరాను. నా మొమోంటో ఇంటికి పంపుతామనడంతో మరుసటి రోజు మెమోంటో అడిగాను. వారు పంపారు. కానీ అది మెమోంటో లాగ లేకపోవడంతో నాకు ఇంట్లో చివాట్లు పడ్డాయి. ఇలాంటి దాని కోసం ఆసుపత్రికి వెళ్ళోంది వదిలేసి వెళ్లావు అందుకే వద్దు మొర్రో అని మొత్తుకునేది అని నాకు దీని వల్ల వచ్చే లాభం ఏంటో నాకైతే అర్థం కాదు. పిల్లోడిని తీసుకుని మరి వెళ్తావు అయినా నేను మన మంచికే చెబుతున్నాను. ఏదైన నాలుగు డబ్బులు వచ్చే పనిచేయ్ వద్దనను ఇలాంటి పనులు చేయకు అని అన్నారు మా ఇంట్లో. ఆ బాధ భరించలేక నేను నిర్వాహకులను ప్రశ్నించాను. ఒకే ప్రశ్నకు ఎన్ని సమాధానాలో.. మెమోంటోలు అయిపోయాయి. వెరేవారికి నీ మెమోంటో ఇచ్చాము. మళ్లీ నా ప్రశ్న అలా ఎలా ఇస్తారు మేడం నా ఫోటో ఉంది కదా అని.. లేదు ఫోటోలు ఉన్నవి మేము ఇవ్వలేదు. నేను ఆ రోజు కవులకు ఇచ్చిన మెమోంటో ఫోటోను పంపించాను. అవి అయిపోయాయి. అందుకే ఇది ఇచ్చామన్నారు.

కేవలం వచ్చే వారి కోసమే మెమోంటోలు తయారు చేస్తున్నాము. మీ ఫోటో పంపించండి ఖచ్చితంగా వస్తున్నారా? లేరా? అని పదే పదే ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి ముందురోజు కూడా నాకు ఫోన్ చేశారు. వస్తున్నాను అని చెప్పను. అందుకే మరుసటి రోజు అనుకోకుండా వచ్చిన సమస్యను వదిలి మరి వెళ్లాను. అయితే వారు ఫోటో తీసుకుని, మెమోంటో వేరే వారికిచ్చాము అని ఓసారి.. లేదు అందరికీ ఇవే ఇచ్చామని మరోసారి.. లేదు అవి అయిపోయాయి అని ఇంకోసారి సమాధానాలు చెప్పారు. ఒక్క క్షణం వారు చెప్పేది నిజమో అబద్దమో నాకు అర్థం కాలేదు. ఇదే ఆలోచనలో నేను ఉన్నాను. అంతలో నిర్వాహకురాలు మెమోంటోనే ముఖ్యం అన్నట్టుగా ఉంది అని చెప్పి నన్ను బ్లాక్ చేశారు. మరో ప్రశ్న వేయనివ్వకుండా.. సమాధానం చెప్పకుండా..

నాకు మెమోంటోనే ముఖ్యం..

అవును నాకు మెమోంటోనే ముఖ్యం.. కేవలం మెమోంటో నుంచి వచ్చే గౌరవ మరియాదల కోసమే నేను ఇంట్లో వాళ్లని ఒప్పించి కవి సమ్మేళనాలకు వస్తున్నాను. నేనే కాదు నాలాగే చాలా మంది వస్తున్నారు. అంతేందుకు నిర్వాహకురాలు ఎక్కడైన కవిసమ్మెళనంలో పాల్గొంన్నారు అంటే మెమోంటో కోసమే కదా. మెమోంటోలు తీసుకోకుండానే కవి సమ్మెలనంలో పాల్గొన్నారేమో ఓసారి నాకు వివరిస్తే బాగుండేది. అమే మాటతీరు చూస్తే అసలు మెమోంటోలే తీసుకోలేదు అన్నట్టుగానే నాకు అనిపించింది.

ఇదే నా కవులకు దక్కే గౌరవ మరియాదలు

పుస్తకావిష్కరణ సభలు.. అవార్డుల ఫంక్షన్లు, పుట్టినరోజు కార్యక్రమాలు ఇలా ఒకటేమిటి చాలా విషయాలలో కవి సమ్మేళనాలు జరుపుతున్నారు. కవులకు ఇవ్వవలసిన మరియాదలు ఇస్తున్నారు. కానీ కొందరు నిర్వాహకులు మాత్రమే ఇలా కవులను బాధపెడుతున్నారు. నాకైతే ఇదే మొదటి సారి. చివరి సారి కూడా కావాలనేది నా కోరిక.

కవులంటే ప్రచార కర్తలా..? టిష్యూ పేపర్సా..?

కొంతమంది నిర్వాహకులు చేసే పనుల ద్వారా కవులంటే ప్రచార కర్తలా..? టిష్యూ పేపర్సా? అని నాలో నాకే అనిపిస్తుంది. నా మనస్సు నాకు తెలియకుండానే లోపల ఈ ప్రశ్నలతో యుద్ధం చేస్తుంది. కొంతమంది నిర్వాహకులు కవులను నిజంగానే ప్రచార కర్తల్లా..? పుస్తకావిష్కరణ సభల్లో గొప్పలకోసం పిలిపించుకుని ప్రచారం ముగిశాక టిష్యూ పేపర్సా..? వదిలించుకుంటున్నారు. అంతేకాదు మనస్సుకు నొప్పించే మాటలతో మనోవేదనకు గురిచేస్తున్నారు. కవులంటే ప్రచార కర్తలు, టీష్యూ పేపర్స్ కారు.



మనిషి జీవన మనుగడకు దారిని చూపే మార్గదర్శులు. అలాంటి వారిని ఏవేవో మాటలతో బాధపెట్టకండి. సమస్య ఎదురైతే జరిగిన విషయంతో వివరణ ఇవ్వండి. ఇవ్వలేము అయిపోయాయి అని సూటిగా చెప్పండి అర్థం చేసుకునే శక్తి సామర్థ్యాలు మాలో ఉన్నాయి. ఇష్టం వచ్చినట్టు మాట్లాడి కవుల మనోభవాలు దెబ్బతీయకండి. మీరు కవులే.. మీరు విద్యావంతులే కాబట్టే మంచి కార్యక్రమాలు చేపడుతున్నారు. మంచి కార్యక్రమంలో చిన్న చిన్న తప్పులు జరుగుతుంటాయి. అంతేకానీ వాటిని తప్పి పుచ్చుకోవడానికి ఎదుటివారి మీద నిందలు వేయకండి అవి మీ వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తాయి. కవులేం పిచ్చివారు కాదు. కవిత కోసం సమయం కేటాయించి కవిత రాసి. ఆ కవితను మరుసటి రోజు పదిమందిలో చదివి. సభను సక్సెస్ ఫుల్ గా ముందుకు తీసుకెళ్లి గౌరవ మరియాదల కోసం వెచిచూడడానికి.. కవిత రాయడం కవులకు దేవుడిచ్చిన వరం. దానిని నలుగురికి వినిపించి నలుగురు కొట్టే చప్పట్లతోనే కడుపు నింపుకుని కుదిరితే రెండు కన్నీటి చుక్కలు.. వీలైతే చిన్న చిరు నవ్వులు చిందించే సుకుమారులు ఈ కవులు. చివరగా కవులు గౌరవ మరియాదలు ఒక్కసారి మిస్ అయితే రెండో సారి వారు ఎంత గొప్పవారైన వారి కార్యక్రమాలకు వెళ్లకండి ఇదే నా వినతి.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై

# కలెక్టర్,ఎస్పీ సమన్వయ సమావేశం

శ్రీశైలం (ప్రశ్న న్యూస్) శ్రీశైలంలో మార్చి 1 నుంచి 11 వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు మొదటి సమన్వయ సమేవేశాన్ని నిర్వహించారు దేవస్థానం సీసీ కంట్రోల్ రూమ్ లో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆలయ చైర్మన్,ఈవో పెద్దిరాజు, 4 జిల్లాల జిల్లా అధికారులు, పాల్గొన్నారు ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాలలో ట్రాఫిక్, పార్కింగ్, పారిశు దద్యం,త్రాగునీరు,వైద్ అప్పగించిన విదులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిర్వర్తించాలని అదికారులను కలెక్టర్ ఆదేశించారు పాతాళగంగలో తాత్కాలిక టాయిలెట్లు, డ్రస్సింగ్ గదుల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ఏపీ నుంచి 500 బస్సులు, తెలంగాణా నుంచి 450 బస్సులను, కర్ణాటక నుంచి 170 ఏర్పాటు చేస్తామన్నారు ఆత్మకూరు నుంచి శ్రీశైలం వరకు రోడ్డుకు ప్యాచింగ్,మరమ్మత్తు పనులు చేయాలన్నారు బ్రహ్మోత్సవాల సమయంలో భారీ వాహనాలను అటవీ మార్గంలో అనుమతించకుండా డైవర్ట్ చేసేవిదంగా ప్రకాశం, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రచారం చేయాలని ట్రాఫిక్ డిఎస్పీలను ఆదేశించారు 11 రోజుల పాటు జరిగే ఉత్సవాలకు దాదాపు రోజుకు లక్ష పదివేల మంది చొప్పున పది లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనవేశారు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతో పాటు అతనంగా మరో 75 కెమెరాల ఏర్పాటుతో పాటు, డ్రోన్ కెమెరాలతో ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఆలయ ఈవో మాట్లాడుతూ భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనం సులభంగా దర్శించుకునేందుకు నాలుగు రకాల ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశామన్నారు 1 న శ్రీకాళహస్తి దేవస్థానం నుండి పట్టు వస్త్రాలు ,3న శ్రీదుర్గామల్లేశ్వరి దేవస్థానం 4న కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, టిడిపి దేవస్థానం, 5 న రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పిస్తారని తెలిపారు 8 న మహాశివరాత్రి పర్వదినం రోజున సాయంత్రం ప్రభోత్సవం నిర్వహించి,రాత్రి 10 గంటలకు పాగాలంకరణ,లిగోద్భవకాల మహాన్యాస పూర్వక ఏకాదశ మహారుద్రాభిషేకం అర్ధరాత్రి 12 గంటలకు శ్రీస్వామి,అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9వ తేదీ సాయంత్రం రథోత్సవం,తెప్పోత్సవం నిర్వహిస్తున్నామని ఈవో పెద్దిరాజు వివరించారు. అనంతరం జిల్లా ఎస్పీ రఘువీర్రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా



శాంతిభద్రతల రక్షణకు పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు క్షేత్రపరిధిలోని పార్కింగ్ ప్రదేశాలలో దాదాపు 5వేల వాహనాలను నిలువుదల చేసేందుకు అవకాశం ఉందన్నారు కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షిస్తామని, పోలీస్ యంత్రాంగానికి అన్నిశాఖల అధికారులు సహకరించాలని కోరారు పాగాలంకరణ ముగిసిన వెంటనే రావాణా సౌకర్యం కల్పిస్తామని ఎస్పీ తెలిపారు సమావేశాంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలసి క్షేత్ర ఔటర్ రింగ్ రోడ్డు,టోల్ గేట్,శౌచాలయలు,సాక్షిగణపతి ఆలయం పరిసరాలను పరిశీలించారు.

## నల్ల కండువాలతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు

### - మార్షల్స్‌తో వాగ్వాదం



**హైదరాబాద్** శుక్రవారం నాడు శాసనమండలి ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. నల్ల కండువాలతో వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలను మార్షల్స్ అడ్డుకున్నారు. నల్ల కండువాలు వేసుకొని లోపలికి రావడానికి వీలులేదని నిలువరించారు. నిరసన తెలపడం మా హక్కు..కావాలంటే సస్పెండ్ చేసుకోండి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు సభలోకి వెళ్లారు.

## పల్లెకు పోదాం కార్యక్రమంలో బీజేపీ నేతలు

**అమరావతి** బిజెపిని సంస్థా గతంగా బలోపేతం చేసేందుకు దృష్టి పెట్టామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. అందులో అంతర్భాగంగా గాంవ్ ఛలో అభియాన్ పేరుతో దేశంలో ఉన్న ఏడున్నర లక్షల పల్లెల్లో పర్యటిస్తాం. రెండు మూడు నెలల్లో ఎన్నికలకు వెళ్తున్న నేపథ్యంలో సంస్థాగతంగా, రాజకీయంగా కూడా బిజెపి అనేక కార్యక్రమాలు చేపడుతుంది. రెండు మూడు నెలల్లో ఎన్నికలకు వస్తున్న నేపథ్యంలో ఏపిలో ప్రతి పల్లె ను మా వాళ్ళు సందర్శిస్తారు. పల్లెకు పోదాం లో భాగంగా ఏపిలో ఉన్న 21 వేల గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం నుండి 24 గంటల పాటు అక్కడ బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉంటారు. అక్కడ స్థితిగతులు తెలుసుకుంటూ అక్కడ పరిస్థితులను అంచనా వేస్తారు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు తెలుసుకుని రాష్ట్ర నాయకత్వానికి అందజేస్తారు. ఈ అంశాలన్నిటిని జాతీయ నాయకత్వానికి నివేదిక రూపంలో ఇస్తామని అన్నారు. బిజెపి నాయకులు , కార్యకర్తలు అందరూ గ్రామాలకు వెళ్తున్నారు. వారందరికీ కూడా నా అభినందనలు. పల్లె ప్రజల పాట్లు తెలుసుకుని పరిష్కారం దిశగా ఆలోచన చేయాలని నా విజ్ఞప్తి అని అన్నారు.

## సదాశివపేట మున్సిపాలిటీలో నెగ్గిన అవిశ్వాసం

**సంగారెడ్డి** సదాశివపేట మునిసిపాలిటీలో అవిశ్వాస తీర్మానం నెగ్గింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్ పర్సన్ జయమ్మకి వ్యతిరేకంగా 22 మంది కౌన్సిలర్లు ఓటు వేసారు. సదాశివపేట నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా బీఆర్ఎస్ కౌన్సిలర్ అపర్ణ శివరాజ్ పాటిల్ ని ఎన్నుకునే అవకాశం వుంది. మొత్తం 26 మంది సభ్యులలో అవిశ్వాసానికి అనుకూలంగా 22 మంది ఓటు వేసారు. నలుగురు కౌన్సిలర్లు హాజరు కాలేదు. పార్టీలకు అతీతంగా అపర్ణ శివరాజ్ పాటిల్ కే కౌన్సిలర్లు మద్దతు తెలిపారు.

## ఖానాపూర్‌లో నిరసన ర్యాలీ

**నిర్మల్** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో స్కిల్ డెవలప్మెంట్ విద్యార్థినిలు, ఉపాధ్యాయులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఖానాపూర్ పట్టణంలో నిన్న హత్యకు గురైన అలేఖ్య మరణానికి సంతాపంగా కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించి సంతాపం తెలిపారు. , నిందితుడిని వెంటనే అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆడవాళ్లు ధైర్యంగా బయటకు వచ్చి పని చేసుకునే సమయంలో ఇలాంటి ఘటన జరగడం చాలా దురదృష్టకరం. ఆడవాళ్లకు పోలీసులు ప్రతిష్ఠమైన రక్షణ కల్పించాలని కోరారు

## కౌలు రైతు ఆత్మహత్య

**నెల్లూరు** నాలుగు సంవత్సరాలుగా మినుము పంటలో వరుసగా నష్టాలను చవిచూసిన నెల్లూరు జిల్లా కొండాపురం మండలం గొట్టిగుండాల గ్రామని చెందిన పులివర్తి శ్రీనివాసులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పంటల భీమాలో దేశంలోనే అగ్రగామిగా ఉన్నామన్న పదే పదే చెప్పే వైసిపి సర్కార్ శ్రీనివాసులకి న్యాయం చేయలేకపోయింది. అప్పుల బాధలు తట్టుకోలేక భార్య ఇద్దరు పిల్లల్ని అనాథలు చేస్తూ శ్రీనివాసులు తనువు చాలించాడు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని బాధిత కుటుంబం అర్థిస్తుంది.

## ఎస్బీఐ బ్యాంకులో భారీ చోరీ




**కాకినాడ** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి ఎస్బీఐ బ్యాంకులో భారీ చోరీ జరిగింది. సుమారు రూ. 30 లక్షల నగదు, రూ. కోటిన్నర విలువ చేసే బంగారం అపహరణకు గురైంది. బ్యాంక్ వెనుక భాగంలో కిటికీ డ్రిల్లు్ని గ్యాస్ కట్టర్తో తొలగించి.. దుండగులు బ్యాంకులోకి చొరబడినట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న ఎస్పీ సతీష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

## ఆటోల్లో అసెంబ్లీకి గులాబీ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు సమావేశాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆటోల్లో తరలివెళ్లారు. ఆటో డ్రైవర్ల విషయంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యేలు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సుధీర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ తదితరులు.. హైదర్ గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి ఆటోల్లో ఆసెంబ్లీకి వచ్చారు. ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్లకార్డులు ప్రదర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచిదే అయినా.. ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయం చూపించాలని బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 6.5 లక్షల మంది ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని, వారికి నెలకు రూ.10 వేలు ఇవ్వాలని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ అన్నారు. 'రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయి. 2 నెలల్లో 21 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్వాగతిస్తున్నాం. అయితే, ఆటో కార్మికులను సైతం కాపాడుకోవాల్సిన బాధ్యత సర్కారుపై ఉంది. మరణించిన ఆటో కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించాలి.'

అని హరీష్ రావు డిమాండ్ చేశారు.మరోవైపు, సభలోకి ప్లకార్డులు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారు. తమను పార్కింగ్ వరకూ అనుమతించాలని నేతలు డిమాండ్ చేయగా.. పోలీసులు నిరాకరించారు. అటు, శాసన మండలికి నల్ల కండువాలతో వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలను తొలుత భద్రతా సిబ్బంది అనుమతించలేదు. కాసేపు వాగ్వాదం అనంతరం వారిని లోనికి అనుమతించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళనతో అసెంబ్లీ గేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తన వాహనాన్ని పోలీసులు లోపలికి అనుమతించక పోవడంపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తీవ్ర ఆగ్రహానికి గురైన ఆయన.. సైఫాబాద్ ఏసీపీ సంజయ్ ను దుర్భాషలాడారు. అక్కడితో ఆగకుండా సహనం కోల్పోయిన ఎమ్మెల్యే కారు అద్దంపై కర్రతో దాడి చేశారు. ఈ క్రమంలో టెన్షన్ వాతావరణం నెలకొంది.

## రిలయన్స్ ఎదుట అందోళన

**అల్వాల్** అల్వాల్ రిలయన్స్ స్మార్ట్ ఎదుట తిరుపాల్ కుటుంబ సభ్యులు, బంధువులు ఎదుట ధర్నాకు దిగారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అందోళనకారులు డిమాండ్ చేసారు. అల్వాల్ పీఎస్ పరిధిలో నిన్న జరిగిన ప్రమాద ఘటనలో తొమ్మిది ఏళ్ల బాలుడు తిరుపాల్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అకారణంగా ప్రాణాల కోల్పోయిన తిరుపాల్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు నిరసన కొనసాగిస్తామని బందువులు అంటున్నారు.డిసిఎం డ్రైవర్ పరారీలో వున్నాడు

## మిల్లులో అగ్ని ప్రమాదం..మహిళ సజీవదహనం

**హన్మకొండ** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెంలో విషాదం జరిగింది. ఒక మిల్లులో అగ్ని ప్రమాదం జరిగింది. ఘటనలో తోడేటి సౌందర్య అనే మహిళ సజీవ దహనం అయింది. మృతురాలి కుటుంబసభ్యులు, బంధులువు శోకసముద్రంలో మునిగిపోయారు. కమలాపూర్ పోలీసులు విచారిస్తున్నారు..

## సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్



**బద్వేలు** భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటినుండి భారతదే శాన్ని సుదిర్ఘంగా పాలించిన ఎకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ కాంగ్రెస్ పార్టీలో ఎంతో మంది నాయకులు ప్రధాన మంత్రులు ముఖ్యమంత్రి అయి కీర్తి గడించారని అన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ డి విజయ జ్యోతి పేర్కొన్నారు. కడప జిల్లా బద్వేల్ పట్టణం ఆర్ అండ్ బి బంగ్లాలో గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.

జాతీయ పార్టీ కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎండి విజయ జ్యోతి ఎంపికైన సందర్భంగా ఆమె మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి నన్ను సాదరంగా ఆహ్వానించినందుకు ఏఐసీ పార్టీ పెద్దలకు పిసిసి మీడియా చైర్మన్ ఎన్ తులసి రెడ్డి, పిసిసి వైస్ ప్రెసిడెంట్ బండి జకరయ్య, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్సీ సత్తార్, కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర ఉద్యమం నుంచి జాతీయ పార్టీగా కాంగ్రెస్ ఉందని కాంగ్రెస్ పార్టీ ఎంతోమంది మహా నాయకులను తయారు చేసిందని ప్రజలకు మంచి పరిపాలన అందించిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు అచ్యుత రాజు,చిన్నపురెడ్డి, మహబూబాషా షరీఫ్, బండి జకరయ్య, తదితరులు పాల్గొన్నారు

## వంకెల పెద్ద పోలిరెడ్డి ఆధ్వర్యంలో

### తిరుమలకు పాదయాత్ర

**బద్వేలు** బద్వేలు మండల జడ్పిటిసి సభ్యులు వంకెల చిన్న పోలిరెడ్డి సోదరుడు పెద్ద పోలిరెడ్డి శనివారం నుండి రెండోసారి తిరుమల పాదయాత్రకు బయలుదేరినన్నారు ఈనెల పదో తేదీ ఉదయం నాలుగు 30 గంటలకు తమ స్వగ్రామమైన బద్వేల్ మండలం గొడుగునూరు శివాలయం వద్ద నుండి పాదయాత్ర మొదలవుతుంది శివాలయంలో పూజలు చేసిన అనంతరం పాదయాత్ర మొదలవుతుంది పాదయాత్రలో వచ్చేవారికి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనము ఉచిత భోజనం కల్పిస్తామని పెద్ద పోలిరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు

## కంచికచర్ల చేరుకున్న భువనేశ్వరి

### - దేనినేని చంద్రశేఖర్ కు నివాళులు అర్పించిన భువనేశ్వరి

**విజయవాడ** నారా భువనేశ్వరి శుక్రవారం నాడు కంచికచర్ల లో టీడీపీ కార్యకర్త దేవినేని



చంద్రశేఖర్ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రశేఖర్ తల్లి సీతమ్మ, భార్య పల్లవి, కుమార్తెలు, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ? భువనేశ్వరిని చూసి సీతమ్మ, కుటుంబసభ్యులు భావోద్వేగానికి గురై కంటతడిపెట్టారు.వారిని ధైర్యంగా ఉండాలని భువనేశ్వరి ఓదార్చారు. తరువాత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును పరామర్శించారు.

## మాజీ ప్రధానులు పీవీ, చరణ్ సింగ్‌కి భారతరత్న

**న్యూఢిల్లీ :** మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహా రావుకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధికారికంగా ఈ ప్రకటన చేశారు. చీ వేదికగా పోస్ట్ పెట్టారు. పీవీ నరసింహా రావుని భారతరత్నతో సత్కరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పీవీ నరసింహారావుతో పాటు మరో మాజీ ప్రధాని చరణ్ సింగ్‌కి కూడా భారతరత్న ప్రకటించారు. వీరితో పాటు భారత హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథ్‌ను దేశ అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేసింది కేంద్ర ప్రభుత్వం. ఈ సందర్భంగా వీళ్ల సేవల్ని గుర్తు చేసుకున్న ప్రధాని మోదీ. పీవీ నరసింహా రావు ఓ మేధావి అంటూ ప్రశంసలు కురిపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగానే కాకుండా కేంద్రమంత్రిగానూ తన బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించారని అన్నారు.

అటు ఎంపీగానూ ఎన్నో ఏళ్లుగా సేవలందించారని చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థను మలుపు తిప్పిన వ్యక్తి అంటూ కొనియాడారు. దేశ అభివృద్ధికి బలమైన పునాది వేశారని అన్నారు. ప్రధానిగా ఆయన అందించిన సేవల్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటామని వెల్లడించారు. మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కీ భారతరత్న ఇస్తున్నట్టు ప్రకటించారు ప్రధాని మోదీ. దేశానికి ఆయన అందించిన సేవలకు లభించిన సత్కారమని వెల్లడించారు. రైతుల సంక్షేమం, హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని ప్రశంసించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా, దేశ హోం మంత్రిగా, ఎమ్మెల్యేగా ఆయన అందించిన సేవల్ని స్మరించుకున్నారు. ఎమర్జెన్సీ రోజులకు ఎదురు నిలిచి ఆ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేసుకున్నారు. ఆయన దేశానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు.ఇక హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్ ఎస్ స్వామినాథన్ సేవల్నీ గుర్తు చేసుకున్నారు ప్రధాని నరేంద్ర మోదీ. దేశ వ్యవసాయ రంగానికి, రైతులకు ఆయన అందించిన సేవలను ఇలా గౌరవించుకుంటున్నట్టు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో భారత్ ఆత్మ నిర్భరతతో నిలబడడానికి కారణం స్వామినాథన్ అంటూ ప్రశంసించారు. ఆయన కేవలం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా...ఆహార భద్రతనూ కల్పించారని అన్నారు.

## కలకలం రేపుతున్న కనెఫెక్షన్ రిపోర్ట్

**హైదరాబాద్ :** మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ కేసు కీలక మలుపు తిరుగుతోంది. ఆయన కన్ఫెషన్ రిపోర్టులో కీలక విషయాలు వెల్లడించారు. ఇందులో కీలకమైన ఓ ఐఏఎస్ అధికారి పేరు చెప్పినట్లు సమాచారం. దీనిపై అధికారిక సమాచారం రావాల్సి ఉంది. బాలకృష్ణ అరెస్టైనప్పటి నుంచి కూడా ఆయనతో కలిసి పని చేసిన అధికారులు, ఇతరులపై ఏసీబీ ఫోకస్ చేసింది. ఇప్పుడు ఆ కోణంలోనే తీగ లాగుతోంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్ట్ చేయగా....కళ్లు చెదిరే రీతిలో ఆస్తులు భయపడ్డాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఆయన ఆస్తుల విలువ రూ.13 కోట్లు కాగా...బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ సుమారు రూ.250 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ కేసులో ఈడీ రంగంలోకి దిగింది. అతనిపై నమోదైన ఎఫ్ఐఆర్ తో పాటు, స్వాధీనం చేసుకున్న ఆస్తుల పత్రాలు ఇవ్వాలని ఏసీబీని కోరారు. ఏసీబీ( 8 రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించగా.. అతడి దందాలు మరిన్ని బహిర్గతమయ్యాయి. శివబాలకృష్ణ అక్రమ సంపాదన మొత్తం భూముల కొనుగోళ్లు, ప్లాట్ల కొనుగోళ్లపైనే వెచ్చించినట్లు విచారణలో తేలింది. కుటుంబ సభ్యులు, బినామీలు మొత్తం కలిపి 200 ఎకరాల పైనే వెనకేశాడు. అన్ని జిల్లాల్లో కలిపి 29 ప్లాట్లు, 8 ఇళ్లు ఉన్నట్లు గుర్తించారు. వీటిల్లో ఎక్కువశాతం హైదరాబాద్ చుట్టుపక్కలే ఉన్నట్లు తేలింది. శివబాలకృష్ణ ఇల్లు, బినామీల ఇళ్లలో సోదాలు నిర్వహించిన అధికారులు... మూడురోజులపాటు హెచ్ ఎండీఏ ప్రధాన కార్యాలయంలోనూ తనిఖీలు చేశారు. అక్కడ స్వాధీనం చేసుకున్న దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పలు స్థిరాస్తి సంస్థలకు బాలకృష్ణ మంజూరు చేసిన అనుమతులపై ఆరా తీస్తోంది. ఈ క్రమంలోనే ఈడీ రంగంలోకి దిగింది. ఈడీతోపాటు ఐటీ అధికారులు రంగంలోకి దిగనున్నారు.పెద్దమొత్తంలో నగదు చేతులుమారడంతో మనీలాండరింగ్ కోణంలో శివబాలకృష్ణను విచారించే అవకాశం ఉంది. అటు బినామీ ఆస్తులపై ఐటీ అధికారులు విచారణ చేపట్టారు. శివబాలకృష్ణ బంధువుల పేరిట 214 ఎకరాల వ్యవసాయ భూములు కొనుగోలు చేశారు. జనగామ జిల్లాలో 102, యాదాద్రి భువనగిరి జిల్లాలో 66, నాగర్‌కర్నూల్ జిల్లాలో 38, సిద్దిపేటలో 7 ఎకరాలు అధికారులు గుర్తించారు. శివబాలకృష్ణ తెలంగాణ తోపాటు ఏపీలోనూ ఆస్తులు కొనుగోలు చేశారు. తెలంగాణలో 29, విశాఖ, విజయనగరంలో ఓపెన్ ప్లాట్లతో పాటు కోట్ల విలువైన విల్లాలు శివబాలకృష్ణ కొన్నారు. శివబాలకృష్ణతోపాటు ఆయనకు సహకరించిన ఇతర శాఖల్లోని అధికారుల పాత్రపైనా సమగ్ర దర్యాప్తు చేయనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ చంచల్‌గూడ జైలులోఉన్న శివబాలకృష్ణను మరింత లోతుగా విచారించేందుకు ఏసీబీ( అధికారులు మరోసారి కస్టడీకి కోరే అవకాశం ఉంది. ఇంతలోనే ఈడీ రంగంలోకి దిగడంతో....శివబాలకృష్ణ చుట్టూ ఉచ్చు మరింత బిగుసుకుంటున్నట్లు ఉంది.ఇప్పటి వరకు లభించిన పత్రాల ఆధారంగానే ఆయన ఆస్తులు బహిరంగ మార్కెట్ లో రూ.250 కోట్లు ఉండగా....మొత్తం అక్రమ సంపాదన వెయ్యికోట్లు దాటి ఉంటుందని అంచనా వేస్తున్నారు.గత ప్రభుత్వంలో నేతల అండతో హెచ్‌ఎండీఏలోనే ఏళ్లతరబడి తిష్టవేసిన శివబాలకృష్ణ పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. ముఖ్యంగా హైదరాబాద్ చుట్టుపక్కల విలువైన భూములకు అనుమతులు విషయంలో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా వివాదాస్పద భూముల విషయంలో భారీగా ముడుపులు తీసుకునే వారని కార్యాలయంలో సిబ్బంది తెలిపారు. ముఖ్యంగా ఎన్నికలకు ముందు దాదాపు వందకు పైగా ఫైళ్లను ఆయన క్లియర్ చేశారని సమాచారం. ఎక్కడికక్కడ బినామీలను పెట్టుకుని ఆయన ఓ చిన్నపాటి దందానే నడిపారని తెలుస్తోంది.

## రియాల్టర్ హత్యకు పాతకక్షలే

**హైదరాబాద్** హైదరాబాద్‌లో కలకలం సృష్టించిన రియాల్టర్ హత్యకు పాతకక్షలే కారణమని తేలింది. పదిమంది కలిసి అత్యంత దారుణంగా కత్తులతో పొడిచి హతమార్చారు. మృతుడి ఒంటిపై దాదాపు 50కు పైగా కత్తిపోట్లు ఉన్నాయంటే ఎంత కక్షపెంచుకున్నారో అర్థమవుతోంది. పైగా చంపుతున్న దృశ్యాలను స్నేహితుకి వీడియో కాల్‌లో చూపించినట్లు తెలిసింది. వ్యాపార లావాదేవీలే హత్యకు కారణమని తేలింది.హైదారాబాద్ యూసఫ్‌గూడలో జరిగిన మర్డర్ కేసును పోలీసులు ఛేదించారు. మృతుడి ఒంటిపై లెక్కకు మిక్కిలి కత్తిపోట్లు ఉండటం చూసి పోలీసులే హతాశులయ్యారు. మర్డర్ జరిగిన తీరు చూస్తే... కక్షపెట్టుకుని చంపినట్లు అనుమానించారు. పోలీసుల అనుమానం నిజం చేస్తూ...ఈ హత్య పాతకక్షల నేపథ్యంలోనే జరిగింది. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామానికి చెందిన పుట్టా రాము రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. గతంలో ఆటోడ్రైవర్‌గా పనిచేసిన రాము ఇటీవలే ఈ ఫీల్డులోకివచ్చాడు.వ్యాపారంలో భాగంగా...జీడిమెట్లకు చెందిన మణికంఠ అనే మరో వ్యాపారితో పరిచయం అయ్యింది. ఇద్దరూ కలిసి చాలారోజులుగా వ్యాపారం చేస్తున్నారు. వ్యాపార లావాదేవీల్లో ఇద్దరు మధ్య మనస్పర్థలు రావడంతో చిన్నపాటి గొడవలు కాస్త ముదిరాయి. డబ్బులు పంపకంలో తేడాలు రావడంతో ఒకరిపై ఒకరు పోలీసుస్టేషన్‌లో కేసులు సైతం పెట్టుకున్నారు. ఇరుపక్షాలకు చెందిన సన్నితులు సర్దిచెప్పినా....గొడవలు సద్దుమణగలేదు. దీంతో రాముపై మణికంఠ మరింత కక్ష పెంచుకున్నాడు. అతని అడ్డుతొలగించుకుంటే తప్ప తన పగ చల్లారదని భావించాడు. రాము వ్యాపార లావాదేవీలకు సంబంధించిన డబ్బులు ఇవ్వకపోగా...అకారణంగా తనపై పోలీసుస్టేషన్ లో కేసు పెట్టడాన్ని జీర్ణించుకోలేకపోయాడు.

అతన్ని చంపితే గానీ తన మనసు కుదుటపడదని లోలోపల రగిలిపోయాడు. దీనికోసం బోరబండకు చెందిన రౌడీషీటర్ తో బేరం కుదుర్చుకున్నాడు. రాముని చంపి తన పగ చల్లార్చుకోవాలని పథకం రచించాడు.రాముపై కక్షపెంచుకున్న మణికంఠ...ఎలాగైనా అతని అడ్డుతొలగించుకోవాలని భావించాడు. పకడ్బందీగా హత్యకు పథకం రచించిన మణికంఠ...వారం రోజులుగా అదును కోసం ఎదురుచూస్తున్నాడు. రెండురోజులపాటు రెక్కీ నిర్వహించాడు.ఈనెల 5న రాము యూసఫ్‌గూడలో ఉన్నాడని తెలుసుకుని హానీట్రాప్ పథకం అమలు చేశాడు. ఓ యువతితో ఫోన్ చేయించి...యువతి ఇంటికి పిలిపించాడు. ఎల్ఎన్‌నగర్‌లోని యువతి ఇంట్లో ఉన్న సమయంలో మణికంఠతో పాటు బోరబండకు చెందిన జిలానీ అనే రౌడీషీటర్ మరో ఎనిమిదిమంది కలిసి కత్తులతో నరికి చంపారు. దాదాపు 50కి పైగా కత్తిపోట్లు పొడిచారు. హత్య జరుగుతున్న సమయంలోనే మణికంఠ తన స్నేహితుడు ఒకరికి వీడియోకాల్‌లో చూపించారు.దీన్ని బట్టి రాముపై మణికంఠం ఏ మేరకు కక్షపెంచుకున్నాడో అర్థమవుతుంది.

అందుకే స్వయంగా హత్యలో తాను కూడా పాల్గొన్నాడు.హత్యకు ముందు యువతి రాముకు ఫోన్ చేసినట్లు గుర్తించిన పోలీసులు...ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. మణికంఠ చెబితేనే తాను రాముకు ఫోన్ చేసి పిలిపించినట్లు ఆమె వెల్లడించింది. దీంతో పరారీలో ఉన్న మణికంఠతో పాటు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. పల్లెటూరు నుంచి బతుకుదెరువుకోసం పట్నం వచ్చి అత్యంత దారుణంగా చంపబడ్డాడంటూ మృతుడి బందువులు ఆవేదన వ్యక్తం చేశారు

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఆగ్రహం

**హైదరాబాద్ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళితుల సంక్షేమ పథకాలను తీసేసిందని.. రిజర్వేషన్ల పేరుతో గిరిజనులు, మైనార్టీలను మోసం చేసిందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మండిపడ్డారు.

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ఆయన అసెంబ్లీలో ప్రతిపాదించగా.. దీన్ని మరో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బలపరిచారు. ఈ సందర్భంగా వేముల వీరేశం బీఆర్ఎస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'గత ప్రభుత్వం చేసిన పాపాలన్నీ బయటపెడతాం. బీఆర్ఎస్ చేసిన తప్పులన్నీ నాకు తెలుసు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీని చూసి బీఆర్ఎస్ నేతలు ఎందుకు భయపడుతున్నారు.?' అని ఆయన నిలదీశారు.

## బాల్క సుమన్ మిస్సింగ్

**అదిలాబాద్ :** బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. సీఎం రేవంత్ ను దూషించిన వ్యవహారంలో ఆయనపై మంచిర్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. కాంగ్రెస్ నేతల ఫిర్యాదు మేరకు ఆయనపై రెండు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, గత రెండు రోజులుగా ఆయన కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# రగులుతున్న ఉత్తరాఖండ్

### ఏం జరుగుతోంది.?

రెండు రోజుల కిందట వివాదాస్పద ఉమ్మడి పౌరస్మృతి బిల్లును తీసుకువచ్చారు.. సీఎం పుష్కసింగ్ ధామీ. దేశంలో స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి మూలనపడి ఉన్న ఈ బిల్లును తొలిసారి తమ రాష్ట్రంలో అమలు చేయాలని కుతూహల పడ్డారు. అనుకున్నదే తడవుగా ఆయన ఈ బిల్లును ఆఘమేఘాలపై సిద్ధం చేయించారు. ముసాయిదా ప్రతిని మెజారిటీ ప్రతిపక్ష నాయకులు వ్యతిరేకించారు. అయినా వారి వాదనను ఏమాత్రం లక్ష్య పెట్టకుండా ఏకపక్షంగా సభలో ఆమోదించుకున్నారు. అంతేకాదు. బిల్లు ప్రవేశ పెడుతున్నప్పుడు.. సీఎం చేసిన వ్యాఖ్యలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? అని ప్రతిపక్ష నేతలు మండి పడేలా చేశాయంటే ఆయన ఎంత దూకుడు ప్రదర్శించారో అర్థమవుతుంది. %--%మేం బిల్లు తెచ్చాం. దీనిని సమర్థించేవారు మాత్రమే సభలో ఉండండి. తర్వాత జరిగే పరిణామాలకు మేం బాధ్యత వహించం%--% అని చేసిన హెచ్చరిక ధామీకే చెల్లింది. దీంతో మెజారిటీ నాయకులు స్వచ్ఛందంగా బయటకు వచ్చారు. దీంతో బిల్లును తమ పార్టీ సభ్యులతో ఆమోదింపజేసుకున్నారు.

### తర్వాత.. రావణ కాష్టం

వివాదాస్పద ఉమ్మడి పౌర స్మృతి బిల్లులో చేర్చకపోయినా అప్రకటిత ఆదేశాలు ఈ బిల్లు ఆమోదం అయిన మరుసటి క్షణం నుంచే అమల్లోకి వచ్చేశాయి. రాష్ట్రంలో ముస్లిం వర్గాలు నిర్వహించుకుంటున్న మదరసాలను కూల్చేయాలని రాత్రికిరాత్రి ఆదేశాలు అందాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు తమ బలాన్ని ప్రదర్శించారు. బందుల్‌పురా జిల్లాలోని హల్ద్వానీ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న మదరసాను కూల్చేందుకు ప్రయత్నించారు. అయితే ఈ ఘటనను ఊహించిన ముస్లిం వర్గాల నుంచి తీవ్ర వ్యతిరకత వ్యక్తమైంది. ఈ క్రమంలో కూల్చివేతలను అడ్డుకుంటూ వారు రాళ్ల దాడికి దిగారు. దీనికి ప్రతిగా పోలీసులు తొలుత భాష్ప వాయు గోళాలను ప్రయోగించారు. కానీ, ఇంతలోనే పైనుంచి ఆదేశాలు వచ్చాయి. దీంతో కథ మొత్తం యూటర్న్ తీసుకుంది.

### స్వయంగా ముఖ్యమంత్రి..

హల్ద్వానీలో ముస్లిం వర్గాలు తిరుగుబాటు చేయడంపై ఉప్పందుకున్న ముఖ్యమంత్రి పుష్కర సింగ్ ధామీ ఆగ్రహంతో రగిలిపోయారు. కనిపించిన వారిని కనిపించినట్టుకాల్చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అంతే పోలీసులు తుపాకులకు పని కల్పించారు.

ఈ కాల్పుల్లో ఇప్పటి వరకు నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో 50 మంది వరకు తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలయ్యారు. అంతేకాదు జిల్లా వ్యాప్తంగా కర్ఫ్యూను అమలు చేస్తున్నారు. అప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా డీజీపీతో భేటీ అయ్యారు. ఆ వెంటనే ఆదేశాలు అమల్లోకి వచ్చేశాయి. అంతేకాదు సోషల్ మీడియాను నిలిపివేశారు. ఇంటర్నెట్ ను బంద్ చేశారు. స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. మొత్తంగా రాష్ట్రంలో ఏం జరుగుతోందో బాహ్య ప్రపంచానికి తెలియకుండా చేశారు.

### రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు..

తాజాగా పుష్కరసింగ్ ధామీ తీసుకువచ్చిన ఉమ్మడి పౌరస్మృతిపై రగిలిపోతున్న ప్రతిపక్షాలకు తాజాగా మదరసా కూల్చివేత అంశం మరింతగా ఆగ్రహాన్ని తెప్పించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పిలుపునిచ్చింది. అదేవిధంగా రవాణాను స్తంభింప చేస్తామని వెల్లడించింది.

### ఆ ఐదు సీట్ల కోసమేనా?

పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో మరోసారి బీజేపీ ని గెలిపించుకునే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి పుష్కర సింగ్ ధామీ దూకుడు చూపిస్తున్నట్టు తెలుస్తోంది.

రాష్ట్రంలో 5 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. వీటిలో గత ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ప్రధానంగా బీజేపీ పాగా వేసింది. అయితే వీటిలో రెండు స్థానాలు ఈ దఫా కాంగ్రెస్ దక్కించుకునే అవకాశం ఉందని అంచనాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌కు చోట పెట్టకూడదన్న ఏకైక లక్ష్యంతోనే సీఎం దూకుడు ప్రదర్శిస్తున్నారనే వాదన బలంగా వినిపిస్తుండడం గమనార్హం.

# పధానితో జగన్ సుదీర్ఘ భేటీ

తరగతులు కూడా ప్రారంభం అయ్యాయని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సీఎం కాలేజీల ఏర్పాటుకు సంబంధించి తగిన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

### బోగాపురం ఎయిర్ పోర్టు పనులపై విజ్ఞప్తి

విశాఖ నగరాన్ని భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుతో అనుసంధానించేలా ప్రతిపాదించిన భోగాపురం, భీమిలి, రుషికొండ, విశాఖపట్నం పోర్టులను కలిపే 55 కిలోమీటర్ల 6 లేన్ల రహదారికి తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం కోరారు. విభజన చట్టంలో పేర్కొన్న విశాఖపట్నం %--% కర్నూలు హైస్పీడ్ కారిడార్‌ను వయా కడప మీదుగా బెంగుళూరు వరకూ పొడిగించాలని, దీనిపై తగిన పరిశీలనలు పూర్తిచేసిన ఈ ప్రాజెక్టు సాకారం అయ్యేలా చూడాలన్నారు. కడప %--% పులివెందుల %--% ముదిగుబ్బ %--% సత్యసాయి ప్రశాంతి నిలయం %--% హిందూపూర్ కొత్త రైల్వేలైన్‌ను దీంట్లో భాగంగా చేపట్టాలని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి చక్కటి కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు. అలాగే విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఆమోదం తెలపాలని కోరారు. ప్రధానితో భేటీ తర్వాత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోనే సీఎం జగన్ పార్లమెంట్ లో సమావేశం అయ్యారు. ఏపీకి రావాల్సిన నిధులపై చర్చించారు.

### మీడియాతో మాట్లాడేందుకు జగన్ నిరాకరణ

పార్లమెంట్ లోకి వెటళ్లేటప్పుడు వచ్చేటప్పుడు మీడియా ప్రతినిధులు మాట్లాడమని కోరినా సీఎం జగన్ స్పందించలేదు. పార్లమెంట్ నుంచి బయటకు వచ్చేటప్పుడు అప్పటికే పీవీకి భారతరత్న ప్రకటించారు. దీనిపై స్పందించాలని కోరినా సీఎం పట్టించుకోలేదు. విజయసాయిరెడ్డి స్పందిస్తారని చెప్పి వెళ్లిపోయారు.

# రేవంత్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

బెంచ్ శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేసులో నిందితుడిగా ఉన్న రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ ప్రభుత్వం, ఇతర ప్రతివాదులకు సుప్రీం నోటీసులు జారీ చేసింది. నోటీసులకు నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. రేవంత్ సీఎంగా బాధ్యతలు చేపట్టి 60 రోజులు పూర్తైంది. ఈ క్రమంలో ఓటుకు నోటు కేసు తెరపైకి రావడం, సుప్రీం నుంచి నోటీసులు రావడం కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది. నోటీసులకు రేవంత్, తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి రెస్పాన్స్ ఇస్తుందనేది కీలకంగా మారింది.

ప్రస్తుతం హోంశాఖ కూడా రేవంత్ దగ్గరే ఉంది. త్వరలో ఓటుకు నోటు కేసుపై ట్రయల్ కూడా మొదలు పెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. సీఎం, హోంమంత్రిగా రేవంత్ ఉండటంతో ఈ కేసులో విచారణపై ప్రభావం చూపే అవకాశముందని సుప్రీం దృష్టికి జగదీష్ రెడ్డి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. విచారణపై ప్రభావం చూపిస్తే తాము చూస్తూ ఎలా ఉంటామని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిపై ఇప్పటివరకు 88 కేసులు నమోదయ్యాయని, ఓటుకు నోటు కేసులో ట్రయల్‌ను నిలిపివేస్తూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తన పిటిషన్‌లో జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న పోలీస్ అధికారులకు రేవంత్ వార్నింగ్ ఇచ్చారు.కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటైన 100 రోజుల్లో గత ప్రభుత్వం చెప్పినట్లు చేసిన పోలీస్ అధికారులను నగ్నంగా పరేడ్ చేస్తానని రేవంత్ హెచ్చరించారు.

దీనికి సంబంధించిన వివరాలను కూడా సుప్రీంకు జగదీష్ రెడ్డి అందించారు. రేవంత్ సీఎంగా ఉండటంతో విచారణను ప్రభావితం చేసే అవకాశముందని, పొరుగు రాష్ట్రమైన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌కు కేసును బదిలీ చేయాలని కోరారు. జగదీష్ రెడ్డితో పాటు కల్వకుంట్ల సంజయ్, మహమ్మద్ అలీ, సత్యవతి రాథోడ్ కూడా పిటిషన్ దాఖలు చేశారు. వీటికి పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం.. రేవంత్‌కు నోటీసులు జారీ చేసింది.

దీంతో రానున్న రోజుల్లో ఈ కేసు రేవంత్‌కు చిక్కులు తెచ్చి పెడుతుందేమోనని హస్తం పార్టీ శ్రేణుల్లో టెన్షన్ మొదలైంది. కాగా, తెలంగాణ సీఎంగా కేసీఆర్ ఉన్న సమయంలో 2015లో రేవంత్ రెడ్డిపై ఓటుకు నోటు కేసు నమోదైంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలంటూ ఎమ్మెల్సీ స్టీఫెన్‌సన్‌కు రేవంత్ డబ్బులు ఆఫర్ చేశారు. అప్పుడు రేవంత్ టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. స్టీఫెన్‌సన్ ఇంటికెళ్లి రూ.50 లక్షలు డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసులో కొన్ని రోజుల పాటు రేవంత్ జైల్లో ఉన్నారు. ఆ తర్వాత కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బయటకొచ్చారు. ఈ కేసు ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. రానున్న రోజుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది చూడాలి.

# ప్రతిపక్ష నేత కుర్చీ ఖాళీగా ఉండకూడదు

ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ఆటోడ్రైవర్లకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్ దారులకు ఈ నెల 1వ తారీఖునే జీతభత్యాలు వేశామన్నారు. బీఆర్ఎస్‌లోని కొందరు జూనియర్ ఆర్టిస్టులు ఆటోలో ప్రయాణించి నిరసనలు తెలుపుతున్నారని రేవంత్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మరో నటుడికి పెట్రోల్ దొరికింది కానీ 5 రూపాయల అగ్గిపెట్టే దొరకలేదంటూ కేటీఆర్, హరీశ్ రావులపై రేవంత్ రెడ్డి పరోక్ష విమర్శలు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకముందే రైతుబంధు ఇవ్వడం లేదని విమర్శిస్తున్నారని గత ప్రభుత్వం 2019-20లో 9 నెలలపాటు రైతుబంధు ఇచ్చిందని తెలిపారు.తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 7వేల స్టాఫ్ నర్సుల ఉద్యోగులను భర్తీ చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. త్వరలోనే 15 వేల పోలీసు ఉద్యోగాలను నియమిస్తామన్నారు. ప్రభుత్వం దివాళా తీసిందని, చిల్లిగవ్వ కూడా లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని ఇది ఎవరి పాపం అని ప్రశ్నించారు రేవంత్. ప్రజావాణి కోసం మంగళ, శుక్రవారాల్లో దరఖాస్తులు తీసుకునేందుకు ఐఏఎస్ అధికారిని నియమించినట్లు రేవంత్ స్పష్టం చేశారు. తనతో అధికార పక్ష ఎమ్మెల్యేలే కాకుండా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూడా వచ్చి కలుస్తున్నారని సీఎం రేవంత్ తెలిపారు. దీంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు మీడియా సమావేశం పెట్టి వివరణ ఇచ్చుకుంటున్నారన్నారు. అయితే, తాము గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా కాదని తమతో ఎవరైనా కలిసి ప్రజల సమస్యలను తెలపవచ్చని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. 25 శాతం పదవులు మైనార్టీలకు ఇచ్చామన్నారు. ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ధరణి, హౌసింగ్ సమస్యల గురించే ఎక్కువ దరఖాస్తులు వస్తాయన్నారు.కృష్ణా జలాలు తెలంగాణకు దక్కకుండా ఆంధ్రప్రదేశ్ తరలించేందుకు గత ప్రభుత్వమే సహకరించిందని బీఆర్ఎస్ పాలకులపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో 299 సరిపోతాయని సంతకం పెట్టింది కేసీఆర్ అని చెప్పారు. బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు పార్లమెంటులో అడిగితే.. కేంద్రమంత్రి ఇదే విషయాన్ని చెప్పారని సీఎం రేవంత్ తెలిపారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ ప్రాజెక్టులపై చిత్తశుద్ధి ఉంటే నల్గొండలో కాదు ఢిల్లీలో ధర్నా చేయాలని కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులు ఆమరణ దీక్ష చేయాలన్నారు రేవంత్. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. కాళేశ్వరం అవినీతి బయటపడటంతో కేఆర్ఎంబీకి అప్పగించారంటూ తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు.ఏపీ మంత్రి రోజా ఇంట్లో చేపల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామని కేసీఆర్ చెప్పారన్నారు. ఇప్పుడు రాయలసీమ జిల్లాలకు నీళ్లు ఎట్లా పోతున్నాయో వారే సమాధానం చెప్పాలన్నారు. కేఆర్బీఎం గురించి బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో బీసిన్లు, భేషజాలు లేవని కేసీఆర్ అన్నారని గుర్తుచేశారు. తుపాకులతో ఏపీ పోలీసులు వచ్చి నీళ్లు పట్టుకుపోతుంటే.. చేతగాని సన్నాసుల్లా చూశారని గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్. కేసీఆర్ సహకారం లేకుండానే ఏపీ పోలీసులు వచ్చారా.? అని ప్రశ్నించారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడుతుంటే. కాళ్లల్లో కట్టెలు పెడతారా? అని ధ్వజమెత్తారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా ఎస్ఎల్బీసీని పూర్తి చేయకపోవడం బీఆర్ఎస్ చేతకానితనమేనని అన్నారు. బీఆర్ఎస్ సర్కారు పాలమూరు, నల్గొండ జిల్లాలకు తీరని నష్టం చేసిందని రేవంత్ ధ్వజమెత్తారు. కృష్ణా నది నీళ్లను ఏపీకి కేటాయిస్తూ 2015లో కేసీఆర్ సంతకం పెట్టారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఒప్పుకుంటేనే ఏపీకి నీళ్లు వదిలారని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులను సరైన విధంగా గౌరవిస్తున్నామన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సొంత ఊరును రెవెన్యూ విలేజ్‌గా తామే ప్రకటించామన్నారు.తెలంగాణ గాయకుడు గూడ అంజన్న చివరి కోరిక కేసీఆర్‌ను చూడాలని చెప్పారని అయితే, ఆయనను కలిసేందుకు కేసీఆర్ వెళ్లలేదన్నారు. గద్దర వినతిపత్రం ఇద్దామనుకుంటే ప్రగతిభవన్‌లోనికి రానివ్వలేదన్నారు. తామ నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా మార్చామన్నారు. మీరు వద్దనుకున్న అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణను రాష్ట్ర గేయంగా ఆమోదించామన్నారు. రైతు కొడుకు సీఎంగా సభలో ఉంటే జీర్ణించుకోలేకపోతున్నారా.? అని కేసీఆర్‌ను పరోక్షంగా ప్రశ్నించారు. తనను ఈ స్థానంలో చూసేందుకు ఇష్టంలేదు కావొచ్చున్నారు.

అయితే, తాము మాత్రం అందరినీ కలుపుకుని పనిచేస్తామన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతిపక్షాలు కూడా కలిసి రావాలన్నారు. అలా కాదని ప్రతిపక్ష పార్టీ పైఎత్తులు వేస్తామంటూ తాము కూడా చూస్తామన్నారు.వ్యవసాయం కుటుంబం, నల్లమల అడవుల నుంచి ఇక్కడివరకూ వచ్చామన్నారు. తాము మేనేజ్ మెంట్ కోటాలో లేదా తండ్రి, తాత పేరు చెప్పి రాలేదంటూ బీఆర్ఎస్ నేతలకు కౌంటర్ ఇచ్చారు. జడ్పీటీసీ స్థాయి నుంచి సీఎం హోదాకు చేరుకున్నానని రేవంత్ చెప్పారు. తాను గతంలో ఎంపీగా సచివాలయానికి వెళితే పోలీసులతో బంధించి ఇంటిదగ్గర పడేశారని చెప్పారు. సీతక్క వినతిపత్రం ఇస్తామని వస్తే అడ్డుకున్నారని చెప్పారు. సచివాలయం ఎవరి కోసం కట్టారని ప్రశ్నించారు. ప్రజలేరాని సచివాలయం ఎందుకన్నారు.అందుకే తాము వచ్చిన తర్వాత ప్రగతిభవన్ గేట్లు బద్దలు కొట్టామని సచివాలయం గేట్లు బార్లా తెరిచామని రేవంత్ చెప్పారు. సీఎంను, మంత్రులను అందరూ కలవవచ్చున్నారు. ప్రజాతీర్పును గౌరవించాలని ప్రతిపక్ష నేతలకు సూచించారు. అన్ని పార్టీల ఎమ్మెల్యేలు తనను కలవవచ్చున్నారు రేవంత్. అనవసర ప్రచారాలు వద్దన్నారు. తనకు రైతు బిడ్డగా చిన్న వయస్సులో గొప్ప అవకాశం వచ్చిందన్నారు. మనరాష్ట్రాన్ని అందరం కలిసి పునర్నిర్మించుకుందామని రేవంత్ పిలుపునిచ్చారు.

# ముందస్తు ఎన్నికల రూమర్స్‌ను ఖండించిన ఈసీఐ

ముందుగానే నోటిఫికేషన్ వెలువడుతుందని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఆ రూమర్లను తిప్పికొట్టింది. ఫిబ్రవరి 20 తర్వాత ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందంటూ ఊహాగానాలు జోరందుకున్న సంగతి తెలిసిందే.

అయితే, ముందస్తు ఎన్నికల షెడ్యూల్ ఊహాగానాలను ఎన్నికల కమిషన్ వర్గాలు కొట్టి పారేశాయి. గతంలో లాగానే ఈసారి కూడా మార్చి రెండో వారంలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని ఎలక్షన్ కమిషన్ వర్గాలు తెలిపాయి. అయితే, ఎన్నికల కోసం ఇప్పటి వరకు కేవలం ఏపీలోనే కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల పర్యటన సాగింది. ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు ఒడిశాలో ఎన్నికల సంఘం పర్యటన జరగనుంది. ఆ తరువాత బిహార్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఉత్తర్ ప్రదేశ్ లలో పర్యటన ఉండనుంది. ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమై మార్చి మొదటి వారం వరకు కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన ఉంటుందని తెలుస్తోంది.

# కోడి కత్తి శ్రీను జైలు నుంచి విడుదల

వైజాగ్ (ప్రశ్న న్యూస్) కోడికత్తి శ్రీను, ఈ పేరు గురించి తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో వైజాగ్ ఎయిర్‌పోర్టులో జగన్ మీద దాడి చేయడం అప్పట్లో పెను సంచలనం రేపింది. విపక్ష నేత మీద, అందులోనూ కేంద్ర బలగాల భద్రత మధ్యన ఉన్న ప్రదేశంలో దాడి జరగడం కలకలం రేపింది. ఆ తర్వాత ఆ ఘటన మీద రాజకీయంగానూ పెద్ద రగడ జరిగింది. ఆ విషయాలన్నీ పక్కనబెడితే నాటి ఘటనలో అరెస్టైన జనిపల్లి శ్రీనివాస్ అలియాస్ కోడికత్తి శ్రీను అప్పటి నుంచి వైజాగ్ కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉంటున్నాడు.

అయితే ఘటన జరిగిన నాటి నుంచి జైలులో ఉన్న కోడికత్తి శ్రీను ఎట్టకేలకు జైలు నుంచి విడుదలయ్యారు. దాదాపు ఐదేళ్ల తర్వాత వైజాగ్ సెంట్రల్ జైలు నుంచి కోడికత్తి శ్రీను విడుదలయ్యారు.ఈ సందర్భంగా జైలు వద్ద ఉద్విగ్న వాతావరణం నెలకొంది. సుమారు ఐదేళ్ల తర్వాత కొడుకును చూసిన ఆనందంలో శ్రీనివాస్ తండ్రి భావోద్వేగానికి గురయ్యారు. శ్రీనివాస్ విడుదలకు కారణమైన న్యాయవాదులను , ఎస్సీ సంఘాల నేతలను హత్తుకుని తన కృతజ్ఞతను తెలియజేసుకున్నారు. ఐదేళ్లుగా కుటుంబానికి దూరంగా నిద్రలేని రాత్రులు గడిపాడని, న్యాయవాదులు, ప్రజాసంఘాల కృషితో ఎట్టకేలకు బెయిల్ మీద విడుదలయ్యాడని సంతోషం వ్యక్తం చేశారు. మరోవైపు కేసు విషయంలో అండగా ఉన్న ప్రతి ఒక్కరికీ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో శ్రీనివాస్ కోడికత్తితో వైజాగ్ ఎయిర్ పోర్టులో ఆయనపై దాడి చేశాడు. ఈ ఘటనలో జగన్ భుజానికి గాయమైంది. దీంతో ఉలిక్కిపడిన పోలీసులు.. శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని జైలుకు తరలించారు. ఈ కేసును ఏపీ హైకోర్టు పలుసార్లు విచారించినప్పటికీ శ్రీనివాస్‌కు బెయిల్ మంజూరు చేయలేదు. దీంతో కొడుకును బయటకు తేలేక శ్రీనివాస్ కుటుంబం తల్లడిల్లిపోయింది. శ్రీనివాస్‌కు బెయిల్ మంజూరు చేయాలంటూ ఇటీవల ఆయన కుటుంబం నిరాహార దీక్షకు సైతం దిగింది. ఎట్టకేలకు ఇప్పుడు జైలు నుంచి శ్రీనివాస్ విడుదల కావటంతో అతని కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తమకు మద్దతుగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# పీవీ నరసింహారావుకు భారతరత్న

పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ లకు కూడా భారతరత్న ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఇప్పటికే ఎల్ కే అద్వానీ, కర్పూరీ ఠాకూర్ లకు భారతరత్న ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ ఏడాది మొత్తం ఐదుగురికి భారతరత్న ప్రకటించినట్టయింది. పీవీకి భారతరత్న రావడంపై ఇరు తెలుగు రాష్ట్రాల్లో సంతోషం వ్యక్తమవుతోంది. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. మాజీ ప్రధాని పీవీకి భారతరత్న హర్షణీయం అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ప్రధానమంత్రిగా పీవీ అందించిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఓ రాజనీతిజ్ఞుడిగా ఈ దేశానికి పీవీ నరసింహారావు అందించిన సేవలు వెలకట్టలేనివని వివరించారు. భారతదేశం ప్రపంచ మార్కెట్ దృష్టిలో పడింది పీవీ హయాంలోనే అని మోదీ గుర్తు చేశారు. దేశం ఆర్థికాభివృద్ధి దిశగా కొత్త అడుగులు వేసింది కూడా ఆయన పాలనలోనే అని స్పష్టం చేశారు. విదేశాంగ నిపుణుడిగా, విద్యా రంగ కోవిదుడిగా పీవీ అందించిన సహకారం భారతదేశాన్ని సాంస్కృతికంగా, మేథో పరంగా సుసంపన్నం చేసిందని కీర్తించారు. ఇక, మాజీ ప్రధాని చరణ్ సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ లకు కూడా భారతరత్న ప్రకటించడం పట్ల ప్రధాని మోదీ సంతోషం వెలిబుచ్చారు. 1921 జూన్ 28న వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లిలో పీవీ జన్మించారు. 1991 జూన్ 21 నుంచి 1996 మే 16 వరకు భారత ప్రధానిగా ఆయన సేవలందించారు. 1971 సెప్టెంబర్ 30 నుంచి 1973 జనవరి 10 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 4వ ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వర్తించారు. కేంద్ర హోం మంత్రి, భారత విదేశాంగ మంత్రి, భారత రక్షణ మంత్రిగా ఆయన దేశానికి ఎనలేని సేవ చేశారు. ప్రధానిగా పీవీ తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థిక స్వరూపాన్ని సమూలంగా మార్చేశాయి. ఈరోజు భారత్ బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతుండటం వెనుక ఆయన ఆరోజు వేసిన పునాదులే కారణం.

# పొత్తుల్లో కొత్త చిక్కులు

మధ్య ఒప్పందం కుదిరినట్లు సమాచారం. 3 ఎంపీ స్థానాలు ఖాయమయ్యాయి. బీజేపీ తమకు 8 ఎంపీ, 25 అసెంబ్లీ స్థానాలు కావాలని కోరుతోంది. చంద్రబాబు బీజేపీకి 4-5 ఎంపీ, 15 వరకు అసెంబ్లీ స్థానాలు ఇచ్చేందుకు అంగీకారం తెలిపినట్లు సమాచారం. అయితే, బీజేపీ లెక్కలు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి.

### సీట్ల కేటాయింపు

తాజాగా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ బీజేపీ సొంతగా 370 సీట్లు, మిత్రపక్షాలతో కలిపి 400 సీట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. దక్షిణాదిన జేడీఎస్, టీడీపీ, జనసేనతో పొత్తుతో వెళ్లాలని నిర్ణయించుకుందని సమాచారం. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేనతో పొత్తు పెట్టుకున్న బీజేపీ 15 అసెంబ్లీ, నాలుగు లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసింది. ఆ ఎన్నికల్లో జనసేన పోటీకి దూరంగా ఉంది. అయితే ఇప్పుడు జనసేన పోటీ చేయబోతోంది. పొత్తులో 40-50 సీట్ల కంటే తక్కువగా తీసుకోవద్దంటూ పవన్ పైన పార్టీ నేతలు అభిమానుల నుంచి ఒత్తిడి ఉంది. ఇదే సమయంలో బీజేపీ నుంచి సీట్ల పైన భారీ డిమాండ్ తెర మీదకు వస్తోంది. ఎంపీ సీట్ల విషయంలో చంద్రబాబు కొంత మేర సానుకూలంగా ఉన్నట్లు చెబుతున్నారు. చంద్రబాబు 4 ఎంపీ సీట్లు ఇస్తే తాము పొత్తుతో రావాల్సిన అవసరం లేదని బీజేపీ నేతలు తాజాగా వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో, చంద్రబాబు పునరాలోచనలో పడ్డారని సమాచారం.

### ఢిల్లీ కేంద్రంగా రాజకీయం

ఇక, పొత్తుల్లో రెండు పార్టీలు 40-45 స్థానాలు కేటాయిస్తే సొంత పార్టీ నేతలకు ఏం చెప్పాలనేది చంద్రబాబు లో కొత్త టెన్షన్ మొదలైంది. పార్టీలో ఒక్కో నియోజకవర్గంలో సీట్ల కోసం పోటీ కొనసాగుతోంది. జనసేన తో పొత్తు ఖాయమైన సమయం నుంచి కొన్ని సీట్లలో రెండు పార్టీల నుంచి పోటీ కొనసాగుతోంది. ఇక, ఇప్పుడు బీజేపీ కి సీట్లు కేటాయించాల్సి రావాల్సి రావటంతో ఇప్పుడు మూడు పార్టీల నుంచి ఒక కమిటీ వేసి నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారు. అయితే, పొత్తుల రాజకీయం పైన ఢిల్లీ కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో పొత్తుల పైన ఎలాంటి నిర్ణయాలు వెలువడతానే రాజకీయ ఉత్కంఠ కొనసాగుతోంది.

## దానిపై గైడ్‌లైన్స్ ఇస్తుంది. కానీ, బీజేపీలో అదేమీ కనిపించడం లేదు.

### వర్గ పోరాటం, సామాజిక సమీకరణాలే కారణమా.?

ఏ పార్టీకైనా తొలి సమావేశాల్లోనే ఎల్పీనేతను ప్రకటించడం ఆనవాయితీ. కానీ, తొలి సమావేశాల్లో ఎల్పీ నేత ఎంపికపై హడావిడి చేసి దాట వేసింది. ఆ తర్వాత తరుణ్‌చుగ్, కిషన్‌రెడ్డి ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా భేటీ అయినప్పటికీ ఎటూ తేల్చలేకపోయారు. ఆ తర్వాత హైదరాబాద్ పర్యటనలో కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్‌షా బీజేపీఎల్పీ నేతను తేల్చుతారని అనుకున్నారు. కానీ, అక్కడ అమిత్‌షా తాను వెళ్లే ముందు ఎమ్మెల్యేలను చుట్టపుచూపులా పరిచయం చేసుకుని వెళ్లారే తప్ప ఎల్పీ నేత ఎవరనే దానిపై స్పష్టత ఇవ్వలేదు. సమస్యను తెగేదాకా లాగితే అది మరింత జఠిలం అవుతుందన్నట్టుగా ఇప్పుడు పరిస్థితి తయారైంది. ఎల్పీనేత ఎంపిక ఆ పార్టీలో చిచ్చుపెట్టి కూర్చున్నది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయినప్పటికీ ఓ గ్రూపు ఎమ్మెల్యేలు మాత్రం ఢిల్లీబాట పట్టినట్టు తెలిసింది. వారు అక్కడకు ఎందుకెళ్లారు.? ఎల్పీనేత ఎంపిక గురించి తేల్చాలనే డిమాండ్‌తోనా.? రాష్ట్ర నాయకత్వం తీరుపై ఫిర్యాదు చేయడానికా.? అనే దానిపైనే ప్రధానంగా చర్చ నడుస్తున్నది. శాసనసభ సమావేశాల నేపథ్యంలో ఏయే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలనే దానిపై రాష్ట్ర నాయకత్వం సమావేశం పెట్టి దిశానిర్దేశం చేయకపోవడంతో ఎమ్మెల్యేలకూ ఏం చేయాలన్న దానిపై స్పష్టత లేదు.

### పలువురు పోటీ

బీజేపీలో ఫ్లోర్ లీడర్ నియామకం కోసం నేతలు పోటీ పడుతున్నారు. సీనియారిటీ ప్రకారం తనకే వస్తుందని రాజాసింగ్ లెక్కలు వేసుకుంటున్నారు. అటు కేసీఆర్ ఇటు రేవంత్ రెడ్డిని ఓడించిన వెంకటరమణారెడ్డి తనకు వస్తుందని ఆశిస్తున్నారు. అలాగే రేసులో ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఉండగా పైడి రాకేశ్ రెడ్డి సైతం తనకు అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. అయితే పార్టీ మాత్రం దీనిపై ఎంతమాత్రం స్పందించకపోవడం గమనార్హం. ఫ్లోర్ లీడర్ పదవి కోసం పోటీపడే క్రమంలో బీజేపీ ఎమ్మెల్యేల మధ్య కూడా సమన్వయ లోపం ఉందనే విమర్శలు వస్తున్నాయి. ఎమ్మెల్యేలందరూ తమకంటే తమకే ఆ పదవి ఇవ్వాలని పట్టుబడుతున్నట్టు సమాచారం. సీనియర్, పార్టీ ఐడియాలజీని దృష్టిలో పెట్టుకుని మొదట రాజాసింగ్‌కు ఆ పదవి ఇస్తారనే ప్రచారం జరిగింది. కానీ, ఆయన దూకుడుతనం, తెలుగు భాషపై పట్టులేకపోవడం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని అధిష్టానం వెనక్కి తగ్గినట్టు తెలిసింది. అక్కడ మొదలైన పంచాయతీ నాకంటే నాకు అనే దాకా వెళ్లింది.

### ఎల్పీ నేత పదవి అంటే హైకమాండ్‌తో టచ్‌లోకి వెళ్లే అవకాశం

సామాజిక, రాజకీయ అంశాలను పరిగణనలోకి తీసుకుని తమకే ఆ పదవి ఇవ్వాలని ఎమ్మెల్యేలు ఎవ్వరికి వారు పైరవీలు చేసుకుంటున్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని ప్రచారం చేసిన నేపథ్యంలో ఎల్పీ పదవిని బీసీనైన తనకే ఇవ్వాలని పాయల్ శంకర్ కోరుతున్నట్టు తెలిసింది. కొందరు మహేశ్వర్‌రెడ్డి పేరును తెరపైకి తెస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డిపై పోటీచేసి గెలిచిన తనకే ఎల్పీ పదవి కటబెట్టాలని వెంకటరమణారెడ్డి తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. తానూ తక్కువేంకాదన్నట్టు పైడి రాకేశ్‌రెడ్డి కూడా పైస్థాయిలో పైరవీ చేసుకుంటున్నాడు.

# పదే పదే అగ్గిపెట్టే ముచ్చట

ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. ఏదన్నా మాట్లాడితే అగ్గిపెట్టె ముచ్చట తీసుకువస్తారు సీఎం. నాడు అమరవీరులకు కాంగ్రెస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించలేదు. అమరవీరుల కుటుంబాలను పరామర్శించలేదు. కాంగ్రెసోళ్లు అమరవీరుల పాడే మోసినోళ్లు కాదు. తుపాకులతో ఉద్యమకారులను బెదిరించిన మీకు తెలంగాణ పోరాటం, అమరవీరులకు గురించి తెలుస్తదని అనుకోను. ఇక అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డు లాగా ఈ అగ్గిపెట్టె ముచ్చట మాట్లాడటం బంద్ చేయండి. తమను కించపరిచి, రాజకీయంగా విమర్శిస్తాం అనుకుంటే.. అది మీ రాజకీయ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని హరీశ్‌రావు అన్నారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో సభను తప్పుదోవ పట్టించారు సీఎం రేవంత్ రెడ్డి. పదేండ్లలో కిలోమీటర్ తవ్వారు అని మొన్న ప్రెస్‌మీట్‌లో రేవంత్ చెప్పారు. ఈ పదేండ్లలో కిలోమీటరున్నర తవ్వారు అని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 11 కిలోమీటర్లు తవ్వినట్లు హరీశ్‌రావు గుర్తు చేశారు. దీన్ని సీఎం కరెక్షన్ చేసుకోవాలి. ఇంకోసారి మాట్లాడేప్పుడు అవగాహనతో మాట్లాడాలని రేవంత్‌కు హరీశ్‌రావు సూచించారు.నాగార్జున సాగర్ విషయంలో కూడా సీఎం సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని హరీశ్‌రావు పేర్కొన్నారు. శ్రీశైలం ఏపీ ప్రభుత్వం కంట్రోల్‌లో, నాగార్జున సాగర్‌ను తెలంగాణ ప్రభుత్వం కంట్రోల్‌లో ఇచ్చారు. ఎన్నికలు జరిగే సమయంలో సాగర్‌ను ఏపీ కంట్రోల్‌లోకి తీసుకుంది. రెండు నెలలు గడుస్తున్నప్పటికీ సీఆర్పీఎఫ్ భద్రతలో సాగర్ ఉంది. శ్రీశైలం కూడా ఏపీ హయాంలో ఉంది. సాగర్‌ను తెలంగాణ ఆధీనంలోకి తీసుకునేందుకు కృషి చేయాలి. దీనికోసం సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధికోసం బీఆర్?ఎస్ పార్టీ తప్పకుండా సహకరిస్తుందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సభలో గొంతు చించుకున్నా మైక్ ఇవ్వలేదని హరీష్?రావు ఆరోపించారు. ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పగా జనవరి నెల జీతాలు ఫిబ్రవరి లో ఇచ్చారని హరీష్ రావు విమర్శించారు.



# సైలెంట్‌గా సినిమా చేసేస్తున్న అనుష్క

టాలీవుడ్ అగ్ర కథానాయిక, మహిళా ప్రాధాన్యం ఉన్న పాత్రలకు కేరాఫ్ స్వీటీ అనుష్క ఈ మధ్య సినిమాల్లో నెమ్మదించింది. కథల ఎంపికలో ఎప్పుడు ఆచితూచి అడుగులేస్తుంది. ఏ పాత్ర పడితే అది చేయకుండా వచ్చిన అవకాశాల్లో తనకు ఏది నప్పుతుందో చూసుకుని మాత్రమే సినిమాలు అంగీకరిస్తుంది. గత ఏడాది 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించింది. ఆ తర్వాత తన తాజా చిత్రంపై ఎలాంటి అప్‌డేట్ రాలేదు. అయితే ఆమె తెలుగులో ఇప్పటికే ఓ చిత్రాన్ని సైలెంట్‌గా పట్టాలెక్కించినట్లు తెలిసింది. ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్నట్లు, యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్నట్లు సమాచారం. క్రిష్ శైలికి తగ్గట్టు ఓ బలమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోందని.. ఛాలెంజింగ్ పాత్రను అనుష్క పోషిస్తుందని ప్రచారం జరుగుతోంది. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాని త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం అనుష్క మలయాళంలో 'కథనార్' అనే చిత్రంలో నటిస్తోంది. మలయాళంలో ఆమె నటిస్తున్న తొలి చిత్రమిది. క్రిష్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తో 'హరిహర వీర మల్లు' చిత్రంతో బిజీ గా ఉన్నారు. ప్రస్తుతం పవన్ రాజకీయాలతో బిజీగా ఉండటంతో ఆ చిత్రం డిలే అవుతోంది. ఈ గాప్ లో క్రిష్ ఓ చిత్రం చేయాలనే భావనతో అనుష్కతో సినిమా చేస్తున్నట్లు తెలిసింది

# అయోధ్య రాముడి సేవలో బిగ్ బి



బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ అయోధ్యలోని రామ మందిరాన్ని మరోసారి సందర్శించారు. శుక్రవారం ముంబై నుంచి అయోధ్యకు వెళ్లిన బిగ్‌బీ.. బాలరాముడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. భారీ భద్రత మధ్య బిగ్‌బీ ఆలయం నుంచి బయటకు వస్తున్న వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. కాగా, అమితాబ్ బచ్చన్ నెల రోజుల వ్యవధిలోనే అయోధ్య రామ మందిరాన్ని సందర్శించడం ఇది రెండో సారి. గత నెల 22వ తేదీన బాలరాముడి ప్రాణ ప్రతిష్టకు హాజరైన విషయం తెలిసిందే. ప్రధాని మోదీ చేతులమీదుగా అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకలకు బిగ్‌బీతోపాటు సినీ, రాజకీయ సహా పలు రంగాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు హాజరై శ్రీరాముడిని దర్శించుకున్నారు. అప్పుడు రాముడి దర్శనానికి సంబంధించిన ఫొటోలను కూడా బిగ్‌బీ సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'రామచంద్రకీ జై' అంటూ దివ్యమైన రూపంలో గర్భగుడిలో కొలువుదీరిన బాలరాముడిని దర్శించుకుంటున్న ఫొటో, ఆలయం చిత్రాలను అభిమానులతో పంచుకున్నారు.

# గజిబిజి గందరగోళంగా ఈగిల్



రవితేజ కథానాయకుడిగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకుడిగా 'ఈగల్' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ కెరీర్‌లో ఈ సినిమా కూడా పెద్ద బడ్జెట్ మూవీ అవుతుంది. ఇందులో అనుపమ పరమేశ్వరన్ ఒక ముఖ్యపాత్రలో కనిపించగా, కావ్య థాపర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా ప్రచార చిత్రాలు ఈ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఢిల్లీలోని ఒక జాతీయ వార్తాపత్రికలో పనిచేసే జర్నలిస్ట్ నళిని రావు (అనుపమ పరమేశ్వరన్) అనుకోకుండా ఒక చేనేత వస్త్రాన్ని చూస్తుంది, ఆసక్తిగా అది ఎక్కడనుండి వచ్చింది, అది తయారు చేసే వ్యక్తి గురించి ఆరా తీసి ఒక చిన్న వార్తగా పత్రికలో రాస్తుంది. ఆ వార్త చూసిన ఇంటిలిజెన్స్, రా డిపార్టుమెంట్స్ రంగంలోకి దిగి ఆ పేపర్ ఒకరోజు ప్రింట్ అవకుండా అడ్డుకొని, ఆ వార్త ఎలా వచ్చింది, ఎవరు రాసారు అని ఆరా తీస్తారు. పత్రిక యాజమాన్యం ఆ వార్త రాసిన నళినిని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తారు. అప్పుడు నళినికి ఆ వ్యక్తి ఎవరో తెలుసుకోవాలన్న ఆసక్తి పెరిగి మదనపల్లి వచ్చి అక్కడ తన పరిశోధన ప్రారంభిస్తుంది. అక్కడ వున్న పోలీసు అధికారి చెంగల్ రెడ్డి (మిర్చి కిరణ్), ఎంఎల్ఏ (అజయ్ ఘోష్) అతని పిఏ (శ్రీనివాస్ రెడ్డి) వీళ్లందరినీ అడిగితే అతని పేరు సహదేవ్ వర్మ (రవి తేజ) అని తెలుస్తుంది. అతను అక్కడ పత్తిని పండించి చేనేత కార్మికులకు అండగా వున్నాడు అని తెలుస్తోంది. అతని గురించి చాలా లోతుగా పరిశోధన మొదలుపెట్టిన నళినికి సహదేవ్ వర్మ గురించి అనేక ఆసక్తికరమైన అంశాలు తెలుస్తాయి. భారతదేశంతో పాటు విదేశీ ప్రభుత్వాలు కూడా ఈ సహదేవ్ వర్మ గురించి వెదుకుతున్నారని, ఎక్కడో యూరప్‌లో మారణాయుధాలు ఈగల్ పేరుపై దొంగతనంగా సప్లై చేసే అతను.. ఇక్కడ సహదేవ్ వర్మగా ఎందుకున్నాడు? అతని భార్య రచన (కావ్య థాపర్)కి ఏమైంది? అన్నదే కథ. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తీసిన ఈ 'ఈగల్' కూడా కెజిఎఫ్ కోవలోకి వస్తుంది. సినిమా అనుపమ పరమేశ్వరన్ కథ చెప్పడంతో మొదలవుతుంది. అక్కడనుండి ఆమె పరిశోధనకు మదనపల్లె వస్తుంది, ఇక అక్కడనుండి రవితేజ పాత్ర కోసం బిల్డప్ మొదలవుతుంది. కథ ఏమీ లేకుండా వూరికే అందరూ రవితేజ పాత్ర కోసం బిల్డప్ ఇచ్చుకుంటూ వెళతారు. సినిమా మొదలైన 45 నిముషాల వరకు రవి తేజ పాత్ర అసలు తెరమీదకి రాదు. టూకీగా చెప్పాలంటే మారణాయుధాలని దొంగ రవాణా చేసి యూరప్ దేశాల్లో ఈగల్ గా పేరొంది తుపాకీ అద్భుతంగా పేల్చగల వ్యక్తి.. అదే మారణాయుధాలని ఎక్కడ దొంగ రవాణా అవుతున్నా పట్టుకొని తనదగ్గర ఉంచుకుంటాడు, ఎందుకు? దాని వెనకాల వుండే నేపథ్యం ఏమిటి అనేది కథ. వినటానికి చాలా బాగుంది, ఇది బాగా చెప్పొచ్చు కూడా. కానీ దర్శకుడు ఈ కథనే చిలవలు పలవలుగా చేసి, అటు ఇటు తిప్పి, ఎంతసేపూ ఒక్కో సన్నివేశం మీదే దృష్టి పెట్టాడు కానీ, కథ, కథనం మీద సరిగ్గా దృష్టి పెట్టలేదు. రెండో సగంలో రవితేజ, కావ్య థాపర్ మధ్య నడిచే సన్నివేశాలు కథానాయకుడికి తుపాకీ పేల్చడంలో ఎంత ప్రవేశం వుందో చెప్పటం కోసం అన్నట్టుగా తుపాకీతో సమాధానాలు చెప్పించాడు. అలాగే సహదేవ్ వర్మ వుండే ఇంటి దగ్గర ఏమి జరిగింది అనేది చిన్న పిల్లాడితో ఫ్లాష్ బ్యాక్ చెప్పించాడు, అతను గ్రనేడ్స్, గన్స్, పోలీసులు, మిలిటరీ వీటన్నిటి గురించి చెప్పేస్తూ ఉంటాడు. ఇలాంటివి విచిత్రాలు చాలా వున్నాయి సినిమాలో. రా చీఫ్ మధుబాల, డిఫెన్స్ మినిస్టర్, మిగతా ఇంటిలిజెన్స్ సభ్యులు అందరూ ఢిల్లీలో ఒక గదిలో మదనపల్లిలో జరిగే విధ్వంసాన్ని సీసీ కెమెరాల్లో చూస్తూ ఉలిక్కిపడుతూ వుంటారు. అలాగే కొన్ని కొన్ని సన్నివేశాలు మరీ నవ్వు తెప్పిస్తాయి. అనుపమ మదనపల్లిలో ఉంటుంది, ఏదో తెలుసుకోవాలంటే అజయ్ (నవదీప్)ని అడగాలి అంటారు, వెంటనే పోలాండ్ రాజధాని వార్సాలో నవదీప్ తో మాట్లాడుతూ కనిపిస్తుంది. దర్శకుడు కథని వెనక్కి, ప్రస్తుతానికి.. మళ్ళీ వెనక్కి ఇలా సరిగ్గా చెప్పలేకపోయాడు అనిపిస్తుంది. కథను నేరుగా వెండితెర పైన అర్థం అయేటట్టు చూపిస్తే బాగుండేమో అనిపిస్తుంది. దర్శకుడు సరైన విధంగా చూపించడంలో పూర్తిగా విఫలం అయ్యాడు అనిపిస్తుంది.

# 'ఐ హేట్ లవ్'. 'నేనూ ప్రేమలో పడ్డాను'

## 16న విడుదలకు సిద్ధం




సుబ్బు, శ్రీవల్లి, కిట్టయ్య ప్రధాన పాత్రలలో నటిస్తోన్న చిత్రం 'ఐ హేట్ లవ్'. 'నేనూ ప్రేమలో పడ్డాను' అనేది ఉపశీర్షిక. వెంకటేష్. వి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ చిత్రాన్ని డాక్టర్ బాల రావి నిర్మించారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను 'గుడుంబా శంకర్' చిత్ర దర్శకుడు వీరశంకర్ చేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. ఇదే కార్యక్రమంలో చిత్ర విడుదల తేదీని కూడా ప్రకటించారు. ఫిబ్రవరి 16న ఈ చిత్రం థియేటర్లో విడుదల కానుంది.ట్రైలర్ విడుదల చేసిన అనంతరం డైరెక్టర్ వీర శంకర్ మాట్లాడుతూ.. ట్రైలర్ చాలా బాగుంది. సహజత్వంగా చాలా బాగా చిత్రీకరించారని, అన్నివర్గాల వారికి ఈ చిత్రం నచ్చుతుందని అన్నారు. ప్రేక్షకులు మంచి చిత్రాలను ఎప్పుడూ ఆదరిస్తారు.

ఫిబ్రవరి 16న వస్తున్న ఈ సినిమాని కూడా ప్రేక్షకులు మంచి సక్సెస్ చేస్తారని కోరుతూ.. చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. నిర్మాత డాక్టర్ బాల రావి మాట్లాడుతూ.. కథ పరంగా ఎక్కడా రాజీపడకుండా అద్భుతంగా తెరకెక్కించాము. గోదావరి ఒడ్డున కూర్చుంటే ఎంత ప్రశాంతంగా ఉంటుందో.. మా సినిమా అంత ప్రశాంతంగా ఆస్వాదించవచ్చని తెలిపారు. కో- ప్రొడ్యూసర్ పాలగుమ్మి వెంకట కృష్ణ మాట్లాడుతూ మంచి చిత్రాలను ఎప్పుడూ ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో ఈ చిత్రం తీశామన్నారు. చిత్ర దర్శకుడు వెంకటేష్. వి మాట్లాడుతూ.. గోదావరి జిల్లా యాసతో పూర్తిగా కోనసీమ పరిసరప్రాంతాల్లో ఈ సినిమా చిత్రీకరణ చేయడం జరిగింది. ఇది యూత్‌ని బాగా ఆకట్టుకునే సందేశాత్మక చిత్రం.

పెద్దపల్లి రోహిత్ సంగీతాన్ని అందించారు. పాటలకి మంచి స్పందన వచ్చింది, మా సినిమాని ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. అంగర శివ సాయి గౌడ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్న ఈ సినిమా తెలుగు రాష్ట్రాల్లో ఏస్‌కెయల్‌ఎమ్ మోషన్ పిక్చర్స్ డిస్టిబ్యూషన్ ద్వారా విడుదలకానుంది.

# మేకప్ తీసేసి రమ్మన్న మణిరత్నం సార్

## – అలనాటి జ్ఞాపకాలు నెమరేసుకున్న ప్రీతిజింటా

బాలీవుడ్ నటులు షారుఖ్ ఖాన్, మనీషా కొయిరాలా, ప్రీతి జింటా ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం 'దిల్ సే' ఈ సినిమాకు కోలీవుడ్ స్టార్ దర్శకుడు మణిరత్నం దర్శకత్వం వహించాడు. ఇక ఈ సినిమాతోనే ప్రీతి జింటా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా విషయాలను గుర్తు చేసుకుంటూ.. 26 ఏండ్ల తర్వాత ఒక స్పెషల్ పోస్ట్ పెట్టింది. ఈ ఫొటోను 'దిల్ సే' మూవీ సెట్‌లో మొదటి రోజు తీశారు. ఈ సినిమాలో అవకాశం రాగానే మణిరత్నం సర్, షారుఖ్ ఖాన్‌లతో పని చేయడానికి ఆత్రుతగా ఎదురు చూశా. మణి సార్ నన్ను ఫస్ట్ చూడగానే నా దగ్గరకి వచ్చి ముఖం కడుక్కొని రమ్మని నవ్వుతూ చెప్పారు. అయితే నేను జోక్ చేస్తున్నారనుకున్నా. సార్? నా మేకప్ పోతుంది అన్నాను. నాకు కూడా కావలసింది అదే.. దయచేసి మీ ముఖం కడుక్కోండి అన్నాడు. దీంతో మేకప్ తీసేశాను. ఆ తర్వాత తీసిన క్లోజప్ షాట్ అద్భుతంగా వచ్చింది. ఈ ఫొటో నా తొలి సన్నివేశంలోనిది. ఇంత అందమైన ఫొటో తీసిన మా ఫొటోగ్రఫీ డైరెక్టర్ సంతోష్ శివన్‌కు ధన్యవాదాలు అంటూ ప్రీతి జింటా రాసుకొచ్చింది. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.





# విజయ్‌తో బోయపాటి శ్రీను చిత్రం

టాలీవుడ్ మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్‌ల కాంబోలో త్వరలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇంతకుముందు సరైనోడు సినిమా రాగా ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుంగా అల్లు అర్జున్‌కు మాస్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. ఇక 2016 తర్వాత అల్లు అరవింద్, బోయపాటి చేతులు కలుపుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మొదట అల్లు అర్జున్‌తో ఈ సినిమా ఉండబోతుందని అందరూ అందరూ అనుకున్నారు. కానీ బాలయ్యతో బోయపాటి అఖండ 2 ఎ÷–లాన్ చేస్తున్నట్లు ఈ సినిమాకు అల్లు అరవింద్ నిర్మాతగా వ్యవహరించనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలు వైరల్ అవుతునే మరో క్రేజీ న్యూస్ బయటకు వచ్చింది.బోయపాటి శ్రీను, అల్లు అరవింద్‌ల కాంబోలో వచ్చే ప్రాజెక్ట్‌లో రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ హీరోగా నటించనున్నట్లు సమాచారం.

# అంబేద్కర్ ఓ అద్భుతం

## 'బీసీ నోట్' పుస్తకావిష్కరణ చేసిన సిఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భారతీయ ఓబిసి సమాఖ్య, అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జాతీయ అధ్యక్షులు, కె.కోటేశ్వర్ రావు, పుస్తక రచయిత, ఓబిసి సమాఖ్య గౌరవ అధ్యక్షులు బిఎస్ రాములు, తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వరావు, రాష్ట్ర సభ్యులు చింతకాయల వెంకటేశ్వర్లు, శీలం శ్రీనివాస్ రావు తదితరులుల్ సమక్షంలో భారతదేశంలో అంబేద్కర్ ఓ అద్భుతమని, ఆయన దేశానికి అందించిన రాజ్యాంగం ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలిచిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఛాంబర్ లో శుక్రవారం మధ్యాహ్నం బీసీ కమిషన్ తొలి చైర్మన్ బిఎస్ రాములు భారత రాజ్యాంగం, ఓబీసీలకు అంబేద్కర్ కాంట్రిబ్యూషన్ ప్రస్థావన పేరుతో రాసిన 'బీసీ నోట్' పుస్తకావిష్కరణను సిఎం రేవంత్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సామాజిక వర్గానికి, కులానికి ప్రాతినిధ్యం, అవకాశం జనాభా దామాషా మేరకు ప్రతిపాదించి అమలు జరిపితే అన్ని ప్రాంతాలకు, కులాలకు, వర్గాలకు సంబంధించిన వారికి అవకాశాలు అందుతాయని, తద్వారా ఆయా సామాజిక వర్గాల్లో, కులాల్లో ఒక స్ఫూర్తి, ఉత్తేజంతోపాటు వారి ప్రాతినిధ్యం పెరుగుతుందని, తద్వారా ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం నిజమైన అర్థంలో, ఆచరణలోకి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కులగణనపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పూర్తి స్వాగతిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేస్తూ దేశవ్యాప్తంగా ఓబిసి రిజర్వేషన్ల అమలుకై భారతీయ ఓబిసి సమాఖ్య చేస్తున్న ఉద్యమానికి మద్దతు కావాలని భారతీయ ఓబీసీ సమాఖ్య, అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జాతీయ అధ్యక్షులు, కె.కోటేశ్వర్ రావు, పుస్తక రచయిత, ఓబిసి సమాఖ్య గౌరవ అధ్యక్షులు బిఎస్ రాములు కోరారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఓబిసి సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి అనంచిన్ని వెంకటేశ్వరావు, రాష్ట్ర సభ్యులు చింతకాయల వెంకటేశ్వర్లు, శీలం శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ పుస్తకాలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజ నర్సింహా, కోమటిరెడ్డి వెంకరెడ్డిలకు ప్రత్యేకంగా భారతీయ ఓబిసి సమాఖ్య సభ్యులు అందచేశారు. అలాగే మిగిలిన అందరి శాసనసభ్యులకు, ప్రభుత్వ అధికారులకు ఉచితంగా అందించారు.

## శివ శివా..

# ప్రసాదంలో మాంసం ముక్క

**- శైవక్షేత్రం శ్రీశైలంలో అపచారం - అధికారులపై మండిపడుతున్న భక్తులు**

**- కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**





**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాలలో కొలువైన ప్రముఖ శైవక్షేత్రాలలో శ్రీశైలం ఒకటి. నిత్యం వేలమంది భక్తులు శ్రీశైలం మల్లన్నను దర్శించుకుని తరిస్తూ ఉంటారు. ముఖ్యంగా పర్వదినాలు, మాఘమాసం, కార్తీకమాసాల్లో శ్రీశైలానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. స్వామి వారి దర్శనం కోసం భక్తులు ఎంతో నియమ నిష్ఠలతో శ్రీశైలానికి చేరుకుని మల్లన్న సేవలో పాల్గొంటూ ఉంటారు. అంత శుచీ శుభ్రతతో గుడికి వచ్చే భక్తులు.. ఆలయ అధికారులు, సిబ్బంది నుంచి కూడా అలాగే కోరుకుంటారు. కానీ శ్రీశైలంలో ఊహించని ఘటన జరిగింది. స్వామివారి సన్నిధిలో అపచారం చోటు చేసుకుంది. ఈ విషయం ఇప్పుడు బయటకు పొక్కడంతో భక్తులు మండిపడుతున్నారు. మల్లన్న సన్నిధిలో ఇదేం ఘోరమంటూ ప్రశ్నిస్తున్నారు. అసలు విషయంలోకి వస్తే తీర్థమేదైనా, క్షేత్రమేదైనా ఆలయంలో ఇచ్చే ప్రసాదాలకు అంతులేని విలువ ఉంటుంది. చాలామంది భక్తులు స్వామి వారి ప్రసాదాన్ని భగవత్ స్వరూపంగా భావిస్తారు. అందుకే కళ్లకు అద్దుకుని, మనసులో దేవుణ్ని స్మరించుకుని ప్రసాదాన్ని స్వీకరిస్తూ ఉంటారు. కానీ శ్రీశైలంలో మాత్రం ఆ విషయంలో అపచారం జరిగింది. ఓ భక్తుడికి ప్రసాదంలో మాంసం ముక్క వచ్చింది. భ్రమరాంబ అమ్మవారి ఆలయం వెనుక ఉన్న బ్రహ్మానందరాయ గోపురం వద్ద పులిహార ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అయితే భక్తులకు పంపిణీ చేసిన పులిహార ప్రసాదంలో హరీష్ రెడ్డి అనే భక్తుడికి మాంసం ముక్క వచ్చింది. ప్రసాదంలో మాంసం ముక్క రావటంతో హరీష్ రెడ్డి కంగుతిన్నారు. వెంటనే ఈ విషయాన్ని దేవస్థానం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎముక ముక్కతో సహా ఆధారాలతో లిఖితపూర్వకంగా ఆలయ అధికారులకు ఫిర్యాదుచేశారు. దీంతో విషయం కాస్తా బయటకు వచ్చింది. పులిహార ప్రసాదంలో ఎముక ముక్క రావటంపై భక్తులు మండిపడుతున్నారు. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వీడాలని, భక్తుల మనోభావాలతో ఆటలాడుకోవద్దంటూ మండిపడుతున్నారు. పవిత్రమైన పుణ్య క్షేత్రంలో ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంతటి నిర్లక్ష్యానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## త్వరలో గ్రూప్-1 నోటిఫికేషన్

**- వయోపరిమితి 46 ఏళ్లకు పెంచుతాం**

**- 15వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తాం**

**- అసంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఒకటో తేదీనే ఉద్యోగులు జీతాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో తమ పథకాలు అమలు చేసి 60 రోజులు పూర్తైందని పేర్కొన్నారు. రైతు బంధు ఇవ్వడంలేదని రైతులను రెచ్చగొడుతున్నారని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల దేవాలయాల ఆదాయం పెరిగిందని వెల్లడించారు. సింగరేణి కార్మికుల బాబోగులు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. త్వరలో గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. వయోపరిమితిని 46 ఏళ్లు పెంచుతున్న తెలిపారు. 15 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామని అసంబ్లీలో ప్రకటించారు. తెలంగాణ తల్లి అంటే ధీశాలి.. పోరాట శక్తిగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తల్లిని చూస్తే అమ్మ, అక్క, చెల్లి గుర్తుకు రావాలన్నారు. తెలంగాణ ఆడబిడ్డలు కిరీటాలు పెట్టుకుని ఉండలేదన్నారు. తెలంగాణ తల్లి శ్రమజీవికి ప్రతీకగా ఉండాలని స్పష్టంచేశారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాజరిక ఆనవాళ్లు ఉన్నాయని.. ప్రజాస్వామ్య పాలనలో రాజరికం ఉండకూడదని భావిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. అసెంబ్లీలో మాట్లాడుతున్న సీఎం.. తెలంగాణ ఉద్యమ సమయంలో అందరూ టీజీ అని రాసుకునేవాళ్లమని గుర్తుచేశారు. కేంద్రం కూడా నోటిఫికేషన్ లో టీజీ అని పేర్కొందన్నారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా గత ప్రభుత్వం వాళ్ల పార్టీ పేరు స్ఫురించేలా టీఎస్ అని పెట్టిందని ఆరోపించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాము టీజీగా మార్చామన్నారు. జయజయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్రీయ గీతంగా ప్రకటించామన్నారు. ఆనాటి పాలకులు కుట్ర పూరితంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని నిషేధించినంత పనిచేశారన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించాలని బీఆర్ఎస్ ప్రజలు మరో అవకాశం ఇచ్చారని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకుని కుర్చీ ఖాళీగా ఉండటం మంచిదికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీస్తే బాగుండని బీఆర్ఎస్ కోరుకుంటోందని మండిపడ్డారు. విపక్ష సభ్యులు నిర్మాణాత్మక సూచనలు చేయాలని కానీ ఆవిధంగా జరగడంలేదన్నారు.

## కెఆర్ఎంబికి ప్రాజెక్టుల అప్పగింత

**- బిఆర్ఎస్ ఆరోపణలు తిప్పికొట్టిన సిఎం**

**- హరీష్ వ్యాఖ్యలను తప్పపట్టిన ఉత్తమ్**

**- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ఆమోదం**

**- నేడు అసెంబ్లీలో బడ్జెట్ సమర్పించనున్న భట్టి**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** శనివారం మధ్యాహ్నం 12 గంటలకు తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి శాసనసభ ఆమోదం తెలిపింది. అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమవుతుందని తెలిపారు. సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్జడెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు కేబినెట్ సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. మండలిలో శ్రీధర్ బాబు బడ్జెట్ ప్రవేశ పెడతారు. అంతుకు ముందు శుక్రవారం సభలో కృష్ణాజలాలపై వాడీవేడీ చర్చ జరిగింది. కెఆర్ఎంబికి ప్రాజెక్టుల అప్పగింతపై విపక్ష బిఆర్ఎస్ చేసిన విమర్శలను సిఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రాజెక్టులను అప్పగించలేదని స్పష్టం చేశారు. హరీష్ రావు పాపాల భైరవుడని సిఎం ఈ సందర్భంగా ఘాటు విమర్శలు చేశారు. ఏ రంగం తీసుకున్న హరీష్‌రావు పాత్ర ఉందన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకుల పై సీఎం రేవంత్ రెడ్డి ÷ర్ అయ్యారు. బీఆర్ఎస్ సహకారంతోనే ఏపీ సీఎం జగన్ తుపాకులతో వచ్చి నాగార్జున సాగర్‌ను ఆక్రమించుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ సహకారంతో నాగర్జున సాగర్ పైకి ఏకే 47 గన్స్ తో వచ్చారని ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డి శ్రీశైలం నుంచి రోజుకు 12 టీఎంసీ నీళ్లు తోడుకపోవాలని చూస్తుంటే కేసీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఇలా జరిగితే శ్రీశైలంలో బురద కూడా ఉండదని అన్నారు. నిండు కుండలా ఉన్న నీళ్లకు జగన్ మోహన్ రెడ్డి బొక్క పెట్టాలని చూస్తున్నారని చెప్పారు. ఏపీ మంత్రి రోజా పెట్టిన రాగి సంకటి తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అన్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొట్లాడి ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును నల్లగొండ జిల్లాకు తెస్తే ఆ ప్రాజెక్టును గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. 2014 వరకు 30 కిలోమీటర్ల మేర తొవ్విన టన్నల్ ను పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒకటిన్నర కిలోమీటర్ తొవ్వారని అన్నారు. కల్వకుర్తి, కోయిల్ సాగర్ భీమాసాగర్ పూర్తి చేయలేదని చెప్పారు. కృష్ణా నీటిలో 811 టీఎంసీల్లో 512 టీఎంసీలను ఏపీ వాడుకోవచ్చిన అధికారికంగా అప్పటి సీఎం కేసీఆర్ సంతకం పెట్టారని చెప్పారు. తెలంగాణ హక్కుల పై మరణ శాసనం రాశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాలపై మరణశాసనం రాసిందే బీఆర్ఎస్ పాలకులని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో 299 సరిపోతాయని సంతకం పెట్టిందే బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఇదే విషయాన్ని నామా నాగేశ్వర రావు చెప్పారు..నిజంగా ప్రాజెక్టులపై చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో ధర్నా చేయాలన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించిందే బీఆర్ఎస్ సర్కార్ అని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతి బయటపడటంతో కెఆర్ఎంబికి అప్పగించా రంటూ తమ ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తు న్నారని రేవంత్ రెడ్డి అన్నారు. ఏపీ మంత్రి రోజా ఇంట్లో రాయలసీమను రతనాల సీమ చేస్తామని బీఆర్ఎస్ నేతలు హామీ ఇచ్చారు.. ఇప్పుడు రాయల సీమ జిల్లాలకు నీళ్ళు ఎట్లా పోతున్నాయో వారే సమాధానం చెప్పాలన్నారు.

# శివబాలకృష్ణ ఎఫెక్ట్..

## -ప్రభుత్వ ఉద్యోగుల గుండెల్లో రైళ్లు

**- హెచ్‌ఎండీఏలో ఏసీబీ తనిఖీలతో ఆందోళన**

**- జిహెచ్ఎంసి లో అవినీతి అధికారులపై ఆరా**

**- అవినీతికి పాల్పడుతున్న అధికారులపై ఫిర్యాదు చేస్తే చర్యలే**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శివబాలకృష్ణ అరెస్ట్ తో ప్రభుత్వ ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. పెద్దచేప వలకు చిక్కడంతో చిన్న చేపలు ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. తమ పేర్లు ఎక్కడ భయటకు వస్తాయేమోనని భయపడి చస్తున్నారు. కొన్ని రోజులు హెచ్ఎండీఏ కార్యాలయంలో లంచం పేరు చేబితే అధికారులు ఉలిక్కిపడుతున్నారు. ఏమైనా పనులు ఉంటే ఈ వ్యవహారం మొత్తం సద్దుమణిగిన తర్వాత చూద్దామంటూ దాటేవేస్తున్నారు. కొన్ని పనులను కూడా పెండింగ్లో పెడుతున్నారు అధికారులు. ఇంకా కొంతమంది అధికారులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వాళ్లపై కూడా దాడులు చేయాలంటూ ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు వస్తున్నట్లు సమాచారం.

### ఏసీబీ దాడులతో అలజడి

హెచ్ఎండీఏ కార్యాలయంలో ఏ పని జరిగినా, ఏ ఫైల్ ముందుకు కదలాలన్నా చేయి తడపాల్సిందే. ఈ విషయం ఆ కార్యాలయానికి ఒక్కసారైనా వెళ్లొచ్చిన ప్రతి ఒక్కరికీ అనుభవమే. ఇక్కడ సమాన పనికి సమాన వేతనం ఇస్తారో లేదో తెలియదు కానీ అవినీతి సొమ్ములో మాత్రం వాటాల పంపకం సమానంగా ఉంటుంది. లంచాలు ఇవ్వనిదే ఒక్క పని కూడా జరగదు. గత పది సంవత్సరాలలో హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసిని భ్రష్టు పట్టించారు ఉన్నత అధికారులు. ప్యూన్ దగ్గర నుంచి డైరెక్టర్ వరకు ఎవరికి చెల్లించాల్సింది వారికి ముట్టజెప్పాల్సిందే. లేకపోతే నీ ఫైల్ అక్కడే ఆగిపోతుంది. ఏసీబీ అధికారుల గాలానికి ఏకంగా హెచ్ఎండీఏ డైరెక్టర్ శివబాలకృష్ణ దొరకడంతో దిగువస్థాయి సిబ్బంది గజగజ వణికిపోతున్నారు. ఎందుకంటే హెచ్ఎండీఏ కార్యాలయంలో ఒక ఫైల్ మూవ్ అవ్వాలంటే డైరెక్టర్ ఒక్కరే సంతకం పెడితే సరిపోదు. ఖచ్చితంగా దిగువస్థాయి సిబ్బంది పాత్ర ఉండాల్సిందే. అధికారిక లెక్కల ప్రకారమే శివబాలకృష్ణ అక్రమ ఆస్తుల విలువ రూ.250 కోట్లు దాటిపోవడంతో ఇప్పుడు దిగువస్థాయి సిబ్బంది పాత్రపైనా ఏసీబీ అధికారులు దృష్టి సారించారు. కార్యాలయంలో ఆయనకు సన్నిహితంగా మెలిగిన వారు, బినామీలు దాడుల భయంతో దినదిన గండంగా గడుపుతున్నారు. ఎప్పుడు ఏసీబీ అధికారుల నుంచి పిలుపు వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. తమ పై అధికారులు ఆదేశాలు పాటించినందుకు అవినీతి మరకలు తమకు ఎక్కడ అంటుకుంటాయోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏసీబీ నుంచి ఎప్పుడు పిలుపు వస్తుందోనని భయంగా గడుపుతున్నారు అవినీతి ఆక్రమాలకు పాల్పడ్డ అధికారులు. వాళ్లని ఏసీబీ అధికారులు ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టకూడదని కిందిస్థాయి అధికారులు సైతం దాదాపు 100 కోట్ల వరకు అక్రమ ఆస్తులు సంపాదించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

### హెచ్ఎండీఏ కార్యాలయంలో సోదాలు

శివబాలకృష్ణను కస్టడీలోకి తీసుకున్న ఏసీబీ అధికారులు ఆయన ఇచ్చిన సమాచారం మేరకు అమీర్ పేటలోని స్వర్ణజయంతి కాంప్లెక్స్ లోఉన్న హెచ్ఎండీఏ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. కీలకమైన పత్రాలు జిరాక్స్ తీసుకోవడంతో పాటు కొన్నింటినీ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకున్నారు. అన్ని దస్త్రాల పరిశీలన అనంతరం హెచ్ఎండీఏ ప్రణాళికా విభాగంలో ఆయన సూచనల మేరకు పలువురు ఉద్యోగులు పనిచేసినట్లు గుర్తించారు. ఇప్పటి వరకు భారీ బహుళ అంతస్తుల భవనాల అనుమతులు, గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లకు ఇచ్చిన అనుమతుల పత్రాలను పరిశీలించిన అధికారులు భారీగా అవకతవకలకు పాల్పడినా అనుమతులు ఇచ్చినట్లు గుర్తించారు. అలాంటి ఫైళ్ల ద్వారా కోట్ల




రూపాయలు చేతులు మారినట్లు గుర్తించారు. క్షేత్ర స్థాయిలో ప్లానింగ్ ఆఫీసర్‌తో పాటు ఏపీవోలు, జేపీవో లు తనిఖీ చేసి నివేదికను రూపొందించాల్సి ఉన్నా, డైరెక్టర్‌గా ఉన్న బాలకృష్ణ చెప్పినట్లుగా నివేదికలు ఇచ్చినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో హెచ్ఎండీఏ డైరెక్టర్ కింద పనిచేసిన కొందరు అధికారులను కూడా ఏసీబీ అధికారులు విచారించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. శివ బాలకృష్ణ విచారణ పూర్తయే వరకు హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగంలోని కొందరు అధికారులు కంటి మీద కునుకు లేకుండా గడపాల్సిన పరిస్థితి నెలకొంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588